


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 18, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-

# బీజేపీ గాలిని వాళ్లే తీసుకున్నారు



- కాంగ్రెస్ గెలవగానే రాష్ట్రంలో కులగణన చేపడతాం
- కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం
- బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు పెంచింది
- ప్రజలను విభజించి రాజకీయ లబ్ధి పొందాలనేది బీజేపీ కుట్ర
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- తెలంగాణకు కాంగ్రెస్ ఏం చేసిందో నేను చెప్తా కేసీఆర్
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి అంతం పలికే రోజు వచ్చింది
- తెలంగాణలో 24 గంటల కరెంట్ కేవలం కేసీఆర్ ఇంట్లోమాత్రమే వస్తుంది
- కేసీఆర్ అవినీతిని ప్రజలు అర్థం చేసుకున్నారు
- గ్యాస్ సిలిండర్ 500 కే ఇవ్వబోతున్నాం..
- ప్రతి నెల మహిళల అకౌంట్లో నెలకు 2.500 వేస్తాం

వరంగల్/భద్రాద్రి కొత్తగూడెం:

తెలంగాణ ఇస్తే పేదలకు మంచి జరుగుతుందని భావించామని, అయితే వారికి ఎలాంటి మేలు జరగలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. కాంగ్రెస్ గెలవగానే రాష్ట్రంలో కులగణన చేపడతామన్నారు. కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు పెంచిందని విమర్శించారు. ప్రజలను విభజించి రాజకీయ లబ్ధి పొందాలనేది బీజేపీ కుట్ర అని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని రాహుల్ ఆరోపించారు. బీజేపీ బండిలో గాలిని ఆ పార్టీయే తీసుకుందని ఎద్దేవా చేశారు. ' కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల బ్యాంకు ఖాతాలో ప్రతి నెల రూ.2,500 వేస్తాం. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి



## హింస, ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకం

- ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో పౌరుల మృతిని ఖండించిన మోదీ
- యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు గ్లోబల్ సౌత్ మధ్య ఐక్యత, సహాకరం అత్యవసరం
- ఇరు దేశాల మధ్య వివాద పరిష్కారానికి సంయమనం పాటించాలి
- యుద్ధం ఆపేసి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలి

# కాంగ్రెస్ మోసకారి పార్టీ

- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- ఓటువేసేటపుడు ఆలోచించి వేయాలని
- ఓటు వేసేటపుడు ప్రజలు కాంగ్రెస్ చరిత్రను కూడా ఆలోచించి ఓటు వేయాలన్నారు
- తెలంగాణ కోసం ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ కాంగ్రెస్
- 2004లో మనతో పొత్తుపెట్టుకుని కాంగ్రెస్ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చింది
- ఈ పదేండ్లు పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు కావాల్నా..? ఆలోచించి ఓటేయండి : సీఎం కేసీఆర్
- రైతు బాగుంటేనే దేశం బాగుంటది..



కరీంనగర్

కాంగ్రెస్ మోసకారి పార్టీ అని, ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 60 ఏండ్లు గోస పెట్టిన పార్టీ అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫైర్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. ఓటువేసేటపుడు ఆలోచించి వేయాలని కోరారు. ఎన్నికలు రాగానే ఆగం కావద్దని సూచించారు. ఓటు వేసేటపుడు ప్రజలు కాంగ్రెస్ చరిత్రను కూడా ఆలోచించి ఓటు వేయాలన్నారు. 24 గంటల కరెంట్ వద్దని, 3 గంటల కరెంటు చాలని కాంగ్రెస్ అంటోందని తెలిపారు. 3 గంటల కరెంటుతో పొలం పారుతదా అని సీఎం ప్రజలను ప్రశ్నించారు. 'తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి ఎన్నో విజయాలకు కరీంనగర్ గడ్డ కేంద్ర బిందువైంది. తెలంగాణ ఉద్యమానికి, వ్యక్తిగతంగా తనకు ఎన్నో విజయాలను అందించిన కరీంనగర్ గడ్డకు తాను శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్‌కు




# సాయుధ బలగం ఎవరివైపో?

- సర్వీస్ ఓట్లు గ్రామీణ నియోజకవర్గాల్లోనే అత్యధికం
- బహదూర్‌పుర, చార్మినార్, మలక్‌పేటలో అత్యల్పం
- ఇక్కడ ఒక్కో నియోజకవర్గంలో కేవలం 9 సర్వీస్ ఓట్లే
- 15,406 రాష్ట్రంలో సాయుధ దళాల ఓటర్లు

హైదరాబాద్

ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరగాలంటే రాష్ట్ర పోలీసులతో పాటు సాయుధ దళాల బందోబస్తు కూడా ఎంతో ముఖ్యం. ఆ సాయుధ బలగాల ఓట్లు కూడా అంతే ముఖ్యంగా అభ్యర్థులు భావిస్తున్నారు. అందుకే సర్వీస్ ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో అభ్యర్థులు వారిని ఆకర్షించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు. ఇక ఈ ఎన్నికలలో మెజారిటీ సర్వీస్ ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపిస్తారోనన్న చర్చ కూడా సాగుతోంది.

అత్యధికంగా నిర్మల్ జిల్లాలో... రాష్ట్రవ్యాప్తంగా 15,406 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 930 మంది, అత్యల్పంగా జోగులాంబ గద్వాల జిల్లాలో 98 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. గ్రామీణ నియోజకవర్గాలలో వందల సంఖ్యలో సర్వీస్ ఓటర్లు ఉండగా.. అర్బన్

## తెలంగాణ ప్రజల బాగు కోసమే
# కాంగ్రెస్ మేనిఫెస్టో

- తెలంగాణ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో..
- అభయ హస్తం పేరిట విడుదల
- వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంట్
- తెలంగాణ ఉదమ్యకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం.. గౌరవ భృతి
- తొలి కేబినెట్‌లో మెగా డీఎస్సీ




హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. శుక్రవారం మధ్యాహ్నం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల హామీల బుక్‌లెట్ 'అభయ హస్తం'ను విడుదల చేశారు. ఆరు గ్యారెంటీల్ని కలిపేసుకుని 37 ప్రధానాంశాలతో.. అనుబంధ మేనిఫెస్టో పేరిట జాబ్‌క్యాలెండర్‌లో మరో 13 అంశాల్ని చేర్చి.. మొత్తం 42 పేజీలతో అభయ హస్తం ఉంది.

**యెమెన్‌లో కేరళ నర్సుకు నిరాశ..**

## కాంగ్రెస్‌ది 42 పేజీల మ్యానిఫెస్టో కాదు.. 420 మ్యానిఫెస్టో

- అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తూ ఆ పార్టీ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నది
- ఎలాగూ గెలిచేది లేదని ఆచరణ సాధ్యం కాని హామీలతో..పేజీలకు పేజీలు రాశారు
- 420 మ్యానిఫెస్టోను కాంగ్రెస్ ప్రజల ముందుకు తెచ్చింది
- జనం ఎక్కడ కొడతారో అని 24 గంటల కరెంట్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీది 42 పేజీల మ్యానిఫెస్టో కాదు 420 మ్యానిఫెస్టో.. అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తూ ఆ పార్టీ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎలాగూ గెలిచేది లేదని ఆచరణ సాధ్యం కాని హామీలతో.. పేజీలకు పేజీలు రాశారు. కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత లేదని విమర్శించారు. కర్ణాటకలో కరెంట్ కష్టాలు చూస్తున్నాం. అనేక కష్టాలు అనుభవిస్తున్నారు. 420 మ్యానిఫెస్టోను కాంగ్రెస్ ప్రజల

## భారత్ కప్పు గెలవాలని ఓ అభిమాని చేసిన స్వర్ణ ప్రపంచ కప్



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17. భారత్ క్రికెట్ చరిత్రలో ఓటమి లేకుండా ఫైనల్ చేరడం గొప్ప విషయమని క్రికెట్ అభిమాని, స్వర్ణకారుడు తుమ్మనపల్లి నరేష్ అన్నారు. కోరుట్ల మండలం అయిలపూర్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు నరేష్, ఓ స్వర్ణకారుడు తయారు చేసిన చిన్న 0.200 మీల్లీల స్వర్ణ కప్ ను చూసి, దానిని ఆదర్శంగా తీసుకొని, కష్టపడి 0.90 మిల్లీల స్వర్ణ ప్రపంచ కప్ తయారు చేశాడు. క్రికెట్ పై అభిమానంతో, మన భారత జైత్ర యాత్ర విజయాలతో ముందుకు సాగుతుంటే, ఎంత కష్టమైన ప్రపంచ కప్ నమూనాలో అతి చిన్న స్వర్ణ ప్రపంచ కప్ తయారు చేయడం అద్భుతమని అతని స్నేహితులు, క్రికెట్ అభిమానులు, గ్రామ ప్రజలు అతన్ని ప్రశంసించి, కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఆదివారం ఆస్ట్రేలియాను ఓడించి ప్రపంచ కప్ ను సొంతం చేసుకోవాలని నరేష్ తో పాటు వారందరూ కోరారు.



## పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపుకు తాజ్పూర్ కు ప్రచారానికి వచ్చిన పైళ్ళ మన్విత రెడ్డిని సన్మానించిన

### ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి తన తండ్రి పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగంగా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి విచ్చేసిన పైళ్ల మన్విత రెడ్డిని తాజ్పూర్ ఉప సర్పంచ్ తాజ్పూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులు తన నివాసంలో పైళ్ళ మన్విత రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీరు చేస్తున్న ప్రచారానికి మీ తండ్రి పైళ్ళ శేఖర్ రెడ్డి 50 వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు పైళ్ళ మన్విత రెడ్డి స్పందించి మనమందరం కలిసి నాన్నని భారీ గెలిపించుకొని మన నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు



## కూనూరు గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల స్నేహపూర్వక ప్రచారం

### ఎవరి పార్టీ గెలుపుకు వారు కృషి చేయాలి.! ఇతర పార్టీలపై పగ పెంచుకోకూడదు

### ఎంపిటిసి పాశం శివానంద్ - ఉప సర్పంచ్ గుండ్ల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినేటి ఎన్నికల ప్రచారంలో పార్టీలు ఎదురెదురు పడ్డ.! ఒకరికొకరు నాయకులు ఎదురుపడ్డ.! పెద్దగా పార్టీల పై వాదించుకోవడం.! అరుచుకోవడాలు గట్టిగా నినాదాలు చేస్తూ.! కొట్టుకుంటున్న ఈ రోజుల్లో భువనగిరి నియోజకవర్గంలోని కోనూరు గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్థానిక ఎంపిటిసి పాశం శివానంద్ కాంగ్రెస్ నాయకులు ఎదురుపడ్డ బిఆర్ఎస్ నాయకులు ఉప సర్పంచ్ గుండ్ల శ్రీనివాస్ పాల సంఘం చైర్మన్ నుచ్చు మల్లేష్ దోమటి వెంకటేష్ రమేష్ లకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కరపత్రాన్ని అందజేశారు కాంగ్రెస్ కరపత్రాలను తీసుకున్న బిఆర్ఎస్ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గుండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలు స్నేహపూర్వకంగా చేసుకోవాలని గ్రామంలో ఎన్నికల తర్వాత కలిసిమెలిసి తిరిగేది మనమేనని ఎవరి పార్టీ అభిమానం వారిదేనని తమ తమ పార్టీల పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి గాని ఇతర పార్టీలపై పగలు పెంచుకోవద్దని తెలిపారు కాంగ్రెస్ టీఆర్ఎస్ నేతలు కాసేపు మాట్లాడుకుని ఎవరు ప్రచారం వాళ్లు చేసుకుంటూ బయలుదేరారు ఇది కూనూరు గ్రామ స్నేహపూర్వక రాజకీయం



## భువనగిరిలో "హైట్రిక్" బిఆర్ఎస్ దే.! పైళ్ళ అభివృద్ధికి భువనగిరి ప్రజల మద్దతు

### బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి "హైట్రిక్" విజయాన్ని అందించడానికి సిద్ధంగా.! ఉన్నారు నియోజకవర్గంలో పైళ్ళ శేఖర్ రెడ్డి చేసిన "అభివృద్ధికి "ఇంటింటికి అందజేసిన సంక్షేమ పథకాలకు" పైళ్ళ ఫౌండేషన్ తో చేసిన సేవలకు" భువనగిరి నియోజకవర్గ ప్రజలు విశ్వాసంతో భువనగిరి నియోజకవర్గ ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలంటే పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపుకు మా బాధ్యత అని ప్రజలు తెలుపుతున్నారని అన్నారు బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్ భువనగిరి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మాయలు మరాటి గాళ్లు ఇంటింటికి తిరిగి "6 గ్యారంటీలని అద్భుతాలు సృష్టిస్తామని" అబద్ధాలతో ఇంటింటికి వస్తారని.! వారిని నమ్మితే మనకు కెసిఆర్ అందజేస్తున్న "రైతు బంధు"ఉచిత కరెంటు"కెసిఆర్ భీమా"ఆసరా పెన్షన్లు"రాష్ట్రంలోని రెసిడెంట్షియల్ పాఠశాలల తో విద్యార్థుల భవిష్యత్తును"కుల వృత్తుల వారికి కేసీఆర్ అందజేస్తున్న లక్ష రూపాయల స్కీంని"కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను"మరెన్నో సంక్షేమ పథకాలను నట్టేట ముంచుతుంది కాంగ్రెస్ పార్టీ అని మనం "మోసపోతే గోస పడతామని" గుర్తుంచుకోవాలని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## కుంభం గెలుపుకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపుకై కోనూరు గ్రామంలో ఎంపీటీసీ భువనగిరి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాశం శివానంద్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఇంటింటికీ అందజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే బడుగు బలహీన వర్గాలు బలపడతారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపాధి లేక యువతకు అన్యాయం జరిగిందని ఉద్యోగాల పేరుతో నట్టేట ముంచిందని నిరుద్యోగులుగా మిగిలిన యువతకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుందని తెలిపారు భువనగిరి కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎంపిటిసి పాశం శివానంద్ ఈ కార్యక్రమంలో కూనూరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



.LLIKONDA PAVANI MSC (MATHS) II SEM 8.91 | MASULA NAVYA MSC (MATHS) II SEM 8.91 | MUNDALA PRASANNA MSC (MATHS) II SEM 8.14 | VADDEPALLY SOUMYA MSC (MATHS) II SEM 8.13 | VEERABATHINI SW MSC (MATHS) II SEM 8.1



VEGYARAPU LAXMI PRASANNA | ASMA MSC (MATHS) | KOMUROJI PRIYANKA MSC (BOTANY) | FAHMEEDA SILATH MSC (MATHS)

## పీజీపరీక్షఫలితాలలో రామకృష్ణ,విద్యార్థుల విజయకేతనం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17.మధ్యాహ్నం శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ రెండవ మరియు నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ రెండవ సెమిస్టర్ విభాగంలో పల్లికొండ పావని 8.91 జిపిఏ , మాసుల నవ్య 8.91 జిపిఏ , ముందల ప్రసన్న 8.14 జిపిఏ , వడ్డేపల్లి సౌమ్య 8.13 జిపిఏ , వీరబత్తిని స్వర్ణ 8.1 జిపిఏ ,ఎంఎస్సీ బోటనీ నాలుగవ సెమిస్టర్ విభాగంలో వేగ్యారపు లక్ష్మీ ప్రసన్న 7.2 సిజిపిఏ, కొమురోజీ ప్రియాంక 6.69 సిజిపిఏ, మరియు ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ నాలుగవ సెమిస్టర్ విభాగంలో అస్మ 6.98 సిజిపిఏ, ఫమీద సిలత్ 6.44 సిజిపిఏ సాధించి యూనివర్సిటీలోనే ఉత్తమ ఫలితాలను సాధించారు .కాగా ఉత్తమ జిపిఏ మరియు సిజిపిఏ సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక అభినందించారు.



## ఎమ్మెల్యే పైళ్ళగెలుపు కోసం వారి సతీమణి వనిత రెడ్డి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 17యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో భువనగిరి నియోజవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించిన పైళ్ళ వనిత రెడ్డి కారు గుర్తుకే మన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరువయ్యాయని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు, రాబోయే రోజుల్లో సరికొత్త పథకాలను కేసీఆర్ ప్రభుత్వం తీసుకురాబోతుందని,ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని మరొకసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని వారన్నారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## బహుజనుల రాజ్యాధికారంతోనే అభివృద్ధి సాధ్యం

### ప్రచారంలో బిఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని

నకిరేకల్ వార్తా మిర్రర్ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బహుజనుల రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని నకిరేకల్ బిఎస్పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం కేతాపల్లి మండలం చీకటి గూడెం, ఇప్పలగూడెం, తుంగతుర్తి, బీమరం, కొప్పోలు, ఉప్పాల పహాడ్ గ్రామాల్లో బహుజన రాజ్యాధికారం కోసం నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఎస్పి అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.బి ఎస్ పి రాజ్యాధికారంలోకి వస్తే కాన్సి యువ సర్కార్, బహుజన రైతు భీమా, దొడ్డి కొమరయ్య భూ హక్కు, చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి, షేక్ బంద్ కి గృహజ్యోతి, పూలే విద్య దీవెన, బ్లూ జాబ్ కార్డ్,100 సంవత్సరాల ఆరోగ్య భీమా కార్డు లాంటి బృహత్తర పథకాలు అమలు చేసి తీరుతామని ఈ పథకాలను విస్తృతంగా ప్రచారం అయ్యేవిధంగా ప్రజలు చైతన్యవంతులై జరగబోయే ఎన్నికల్లో బి.ఎస్.పి పార్టీకి ఓటు వేయాలి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళ కన్వీనర్ మ్రి శోభ, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మండల ఉపాధక్షులు నాగిల్ల జానకిరామ్, జోగు శేఖర్, దాస్,చింత శ్రీకాంత్, కార్యదర్శి దుర్గం వెంకన్న,యస్వంత్, జగపతి, శ్రీరామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## వేముల వీరేశం ఎన్నికల ప్రచారంలో రోడ్డు షో లో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి

### బి ఆర్ ఎస్ 12 సీట్లు ఓటమి కాయం

### కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

నకిరేకల్ వార్తా మిర్రర్:కేతేపల్లి మండల కేంద్రంలో శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్డు షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన పెద్దలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఈ సందర్భంగా నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ.. ఈ జిల్లా ప్రజాల ఆశాకిరణం మన రాజన్నరాజన్న రాకతో బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు ఓటమి కాయంకోమటిరెడ్డి బ్రదర్స్ త్యాగమే మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చిందినవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి .కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ లో డోక లేని సీట్ నకిరేకల్ డిసెంబర్ 03 నాడు ఎన్నికల ఫలితాలో 119 నియోజకవర్గంలో మెదటగా గెలిచేది నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టాపడి గెలిపిస్తే 20 కోట్లు అమ్ముడుపోయాడు ఈ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిబిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒక్కటే తెలంగాణ లో కుటుంబ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరా ఈ 15 రోజులు మీరు కష్టపడండి వచ్చే 05 సంవత్సరాలో మీకు సేవ చేస్తాం కెసిఆర్ చెప్పే మాయ మాటలకు ఏవరు మోసపోకండి తెలంగాణ లో వీరేశం అంటే తెలియని వ్యక్తి లేడు నల్గొండ జిల్లాలో అత్యధికంగా మైజారిటి తో గెలువబోతున్నాడు 80 నుండి 90 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది,సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి తెలియజేయండినవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి..



## బి ఆర్ ఎస్ ప్రచారం జోరు చిట్యాల వార్తా మిర్రర్

చిట్యాల మున్సిపాలిటీ12 వ వార్డు లో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు ప్రచారం నిర్వహించడం జరిగింది.కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో చిరుమర్తి లింగయ్య గెలిపించి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓట్లు అభ్యర్థన చేయడం జరిగింది నకిరేకల్ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మారగొని రమేష్,జిట్టా శేఖర్, బోలుగురి సైదులు,గఫ్ఫార్ ఖాన్,ఆవుల ఆనంద్,సుంచు సైదులు,నీల వేణు, సాగర్ల లింగస్వామి,నజీర్, జిట్టా దశరథ,నాగరాజు,సత్యనారాయణ,ధర్మయ్య, బిక్షం,నర్సింహ చారి, కానుకుర్తి శ్రీను,కార్తీక్ ,జనిగా బిక్షం,లింగయ్య,సైదులు,రవి, నవీన్ అక్కనపల్లి శ్రీను,రవి నాగరాజు పాల్గొన్నారు.



## బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు అభ్యర్థి తనయొక్క నామినేషన్ ఉపసంహరించకోవడం బాధాకర

మునుగోడు,వార్త మిర్రర్: మునుగోడు నియోజక వర్గ ఓటర్లకు క్షమాపణ కోరుతున్నం. ఆధిపత్య పార్టీలు బహుజన వాదాన్ని అనగదొక్కే ప్రయత్నంలో భాగంగానే నేడు ఆందోజు శంకరాచారి భయపడ్డడా లేక ఆపార్టీలు ఇచ్చే తాయిలాలకు లోంగి మునుగోడు భరిలో నుండి తప్పుకున్నాడ అనే విషయం తెలియాల్సివుంది. మాన్య శ్రీ కాన్సిరామ్ ఆశయ సాధనలో డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యం గా ముందుకు వెళుతున్న తరుణంలో ఆధిపత్య పార్టీల కుట్రలో మునుగోడు అభ్యర్థి శంకరాచారి తప్పుకోవడం తీవ్రంగా పార్టీ పరిగణిస్తుంది. ఇంకా నిజ నిజాలు తెలియాల్సి వున్నందున బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు సంయమనం ఓపిక పాటించాల్సింది గా కోరుతున్నాం.త్వరలోనే అధిష్టానం నిర్ణయం తీసుకోనుంది.పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందిగా కోరుతున్నామని ఎవరైనా దిక్కరిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహనీయుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన బీఎస్పీ నేడు వాదాన్ని బలంగా బుజాన మోయలేక బూర్జువా పార్టీల కుటీల శక్తులకు లొంగిపోయిన,అంతకు మించి శక్తితో మునుగోడు నియోజకవర్గం లో బహుజన రాజ్యాన్ని స్తాపిస్తామని మునుగోడు బిడ్డగా జాతీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ పరిశీలకులు ఐతరాజు అభయేందర్ పేర్కొన్నారు..



## ఎక్స్ ఎంపిటిసి జ్యోతి జంగయ్య తండ్రి పుల్లయ్య మరణం బాధాకరం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మండలం పులిగొనిపల్లి తండా వాస్తవ్యులు,కోనాపూర్ ఎక్స్ ఎంపీటీసీ కాంబలపల్లి జ్యోతిజంగయ్య తండ్రి పులయ్య ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్,ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబానికి పరామర్శించారు. సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ బిక్య, గోవింద్, రమేష్,రైసల్, బన్నే శేఖర్, కళ్యాణ్, రమేష్, హన్మంత్, శంకర్,ఉమ్లా,రాము,లక్ష్మణ్,జైపాల్,శేవ్య, పవన్, నరేందర్ చెన్నాయా తదితరులు పాల్గొన్నారు

వార్త మిర్రర్

శనివారం, నవంబరు 18, 2023



## వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన పలు పార్టీ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:సుంకనపల్లి గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారీగా కాంగ్రెస్లోకి వీరేశం సమక్షంలో చేరడం జరిగింది క్యాడర్ ఎక్కడ ఉంటే అక్కడి నుండే లీడర్ పుట్టుకొస్తాడు రాబోయే రోజుల్లో సుంకేనపల్లి గ్రామం నుండి వీరేశం అన్న దీవెనలతో లీడర్లంతా కాంగ్రెస్ కుటుంబం నుండి రాబోయే తరం అంతా మా గ్రామంలో శాసించు పదవులన్నీ కాంగ్రెస్ నుండే.ఈ ఈ కార్యక్రమంలో మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కక్కిరేణి లింగయ్య మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి బాతరాజు మల్లేష్ మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ పల కోశాధికారి పంతంగి నాగవాచారి మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మరియు కోఆప్షన్ సభ్యులు సోమలింగం. మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల సైదులు,ప్రస్తుత సింగిల్ విండో డైరెక్టర్ యాకారి మారయ్య. ఆలయ కమిటీ అధ్యక్షులు. ఎర్రగోని మల్లేష్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు. ఆవుల కృష్ణ. , సారె గల్ల, ఆవుల బిచ్చయ్య, మర్రి రామలింగం, పోలేపల్లి యాదయ్య, పోలేపల్లి అమరేందర్, ఆవుల మల్లేష్, కక్కిరేణి రాములు, గుండం వల్ల మల్లేష్, బొజ్జ లింగస్వామి, ఎర్రగోని గణేష్, యూత్ టిఆర్స్ మాజీ మండల కార్యదర్శి. చింతకాయల నవీన్, బొజ్జ ఇజ్రాయిల్, కక్కిరేణి నవీను, కక్కిరేణి కృష్ణ, కొత్త ప్రశాంత్ . వీరేశం అన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది



## కోరుట్ల పట్టణం లో బీజేపీనాయకులు గడప గడప ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్17.పట్టణంలోని 20వ వార్డులో గల 179 వ బూత్ లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ, భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వలో దేశం ఏంతో అభివృద్ధి చెందినది అని,, వివరుస్తూ కేంద్ర ప్రభుత్వం 5 సంవత్సరాలు ఉచిత రేషన్,,ప్రకటించినది,, సుకన్య,, పథకం,, ఆయుష్మాన్ భారత్, ఇలాంటి పథకాలు ఎన్నో బిజెపి కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది నరేంద్ర మోడీ నాయకత్వమ్ బలపరిచిన శ్రీ ధర్మపురి అరవింద్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా మన కోరుట్ల నియోజకవర్గం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగినదిఇట్టి కార్యక్రమం లో 179 బూత్ అధ్యక్షులు శ్రీ పోతుగంటి అరుణ,, కోరుట్ల ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ యాదగిరి బాబు,, జిల్లా నాయకులు పిసారి నర్సయ్య,ఆకుల రంజిత్ తిరుమల వాసు పోతుగంటి శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మైనార్టీ కాలనీ ఇంటింటి ప్రచారం నిర్వహించిన
### మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డ్ ఇందిరానగర్ మైనార్టీ కాలనీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ. మైనార్టీ డిక్లేషన్ గురించి, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన, 6 గ్యారెంటీలను ,మైనార్టీ మహిళలకు, వివరిస్తూ , చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడల చిన్న మల్లయ్య, మైనార్టీ నాయకులు ఎండి ముబిన్, ఎండి ముజీబ్ ,ఎండి మొహిద్దిన్ , ఎండి వహీద్, ఎండి అజ్జు, కోమటిరెడ్డి రాంరెడ్డి,రెముడల లింగస్వామి, ఏనుగు అంజిరెడ్డి,జిట్టా చంద్రకాంత్, కుక్కల మోహన్, సాగర్ల గోవర్ధన్, పాల శివ, చేపూరి మధుసూదన్, ఎలిమినేట్ రవీందర్ రెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, జిట్టా సైదులు, పెద్దలు,మరియు మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు




## మొదట మనమే పాఠం నేర్చుకోవాలి.ఆ తర్వాతనే విద్యార్థుల కు నేర్పించాలి
### విద్యా శాఖ స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు శేషు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ నుండి స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు ఎఫ్ ఎల్ యన్ ప్రోగ్రాం అబ్జర్వర్ గా విచ్చేసిన సందర్భంగా విద్యార్థులకు ఏ విధంగా రాయడం ,చదవడం, వినడం అనే విషయాలన్నీ వివరణ ఇస్తూ ప్రతి విషయాన్ని ప్రతి విద్యార్థి అర్థవంతంగా చదివేలా కృషి చేయాలని వారు ఉపాద్యాయులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగామండల విద్యాధికారి కుకుట్లనర్సింహా ,ప్రత్యేక ఉపాద్యాయులు బోయ శ్రీనివాసులు, సి ఆర్ పి లు జాన్, ప్రవళిక మరియు అన్ని పాఠశాలలకు చెందిన ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ది సంక్షేమ ప్రభుత్వం ప్రతిపక్షాలది సంక్షోభం దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి కోరారు

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 17 : శుక్రవారం నాడు కందుకూరు మండలంలోని మాదాపూర్, కోలన్ గూడ, గుమ్మడివెల్లి, ఆకుల మైలారం, మీర్ ఖాన్ పేట్, అన్నోజిగూడ, గూడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణ యం తీసుకోవాలని కోరారు. ఎన్నో పథకాలను అమలు చేస్తున్న కారు పార్టీ ఇటువైపు ఉంటే.. ఎన్నికలు సమీపించగానే ప్రజల ముందుకు వచ్చి మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్, బి జె పి మరో వైపు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుంటే, కేవలం మూడు నుంచి నాలుగు గంటలు వ్యవసాయ కరెంటు ఇస్తున్న కర్ణాటక మోడల్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం దివాళాకోరుతనానికినిదర్శనమని పేర్కొన్నారు.సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరో వైపు సందర్భం దొరికిన ప్రతీ సారి తెలంగాణపై విషం చిమ్ముతున్న మోదీ వైఖరిని కూడా అర్థం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా ఇచ్చిన మోదీ దేవుడని బి జె పి నాయకులు అంటున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం చేసింది కేసీఆరేనని, ఇకముందు చేయబోయేది కూడా కేసీఆరేనని పేర్కొంటూ మళ్లీ బి అర్ ఎస్ పార్టీని గెలిపించి కేసీఅర్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు రైతుబంధు, రైతు బీమా కార్యక్రమాల్ని ప్రారంభించి రైతుల్ని ఆదుకున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతులకు కల్పిస్తున్న భీమా సౌకర్యం మాదిరిగానే ఇతరులకు ఐదు లక్షల కేసీఆర్ బీమా సౌకర్యాన్ని కల్పించబోతున్నారని మంత్రి పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలందరికి సన్న బియ్యం అందించబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి పేద మహిళలకు నెలకు 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించబోతున్నామని, అదేవిధంగా 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. అసరా పెన్షన్ ను 5016 కు పెంచబోతున్నామని, అన్ని వర్గాల ప్రజలు బి అర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. అసైన్డ్ భూములు కలిగిన రైతులకు పట్టా భూములు కలిగిన రైతుల వలే పూర్తి హక్కులను కల్పించబోతున్నామని మంత్రి హామీ ఇచ్చారు. స్థానికంగా ఏర్పాటయ్యే వివిధ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు జయేందర్, జడ్పిటిసి సభ్యుడు జంగారెడ్డి,మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్,పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి,సర్పంచ్లు,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు,సొసైటీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థి వీరేశం తనయుడు వేముల విపుల్ ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్: ఇంటింటికి కాంగ్రెస్ పార్టీకార్యక్రమం లో భాగంగా ఈ రోజు సాయంత్రం చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ ప్రచారం నిర్వహించారు..కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీ పథకాలను ప్రతి ఇంటికి వివరిస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ... తన తండ్రిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమం లో, మండల పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు , నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ ప్రచారం లో చిరుమర్తి కుమారుడు చిరుమర్తి మనోజ్ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ ప్రచారంలో భాగంగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కుమారుడు చిరుమర్తి మనోజ్ ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ పార్టీ వల్ల జరిగిన లాభాలు మరియు మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి 18 సంవత్సరాల నిండిన మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం , తెల్ల రేషన్ కార్డు ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కే సి ఆర్ భీమా, ఆసరా పెన్షన్ల పెంపు గురించి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి శ్రీ చిరుమర్తి లింగయ్య గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్యవార్డ్ కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కో ఆప్షన్ మేంబర్లు సల్మా సుకూర్,పాటి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ గుండెబోయిన సైదులు, నాలుగో వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 17 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు పైళ్ళ శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరారు,చేరిన వారిలో కాంగ్రెస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి యాదయ్య సీనియర్ నాయకులు కంచర్ల మధుసూదన్ రెడ్డి మల్లం లక్ష్మయ్య ఉక్కుర్తి శ్రీను తోపాటు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసల అన్న మేరి శౌరి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కలుకూరి రాములు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ కిరణ్ కుమార్ రెడ్డి మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఎల్ ఆర్

కందుకూరు వార్త మిర్రర్ నవంబర్ 17 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కందుకూరు మండలంలో పలు గ్రామాలలో ప్రచారం చేస్తూ మీకు వచ్చే నెల నుండి ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియచేశారు మరియు పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రెండు పర్యాయాలు గా ప్రజలని మోసం చేశాడని ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని దళితులకు ఇస్తా అన్న మూడు ఏకరాలు, ఇల్లులు లేని నిరు పేదలకు డబల్ బెడ్ రూం అని, యువతకు ఉద్యోగాలు,ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి మూడు వేల కలిపిస్తా అని,ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్త అని మైనారిటీ సోదరులను మోసం చేశారని గిరిజనులను కూడా మోసం చేశాడని బీసీ బంధు అని చెప్పి బీసీ లను కూడా మోసం చేశాడని ఇంకా ఎన్నాళ్ళు ఇలా పేద ప్రజలను మోసం చేస్తావని ప్రశ్నిచారు.అదే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నిరూ పేద కుటుంబాల కోసం రేషన్ షాపు వెలితే తొమ్మిది రకాల నిత్య అవసర వస్తువులు వచ్చేవి ఇప్పుడు అవ్వి అయిన ఇస్తున్నవ కెసిఆర్ మా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎలా బ్రతకాలి అని ప్రేష్ణించారు. అలాంటిది మల్ల మా పేద మధ్య తరగతి కుటుంబాలను ప్రజలను ఎలా ఓటు అడగాలనిపిస్తుంది అని అన్నారు.నేను ముప్పై ఐదు సంవత్సరాలనుండి వ్యాపారాలు చేస్తున్నానని నేను వేల మందికి ఉద్యోగాలు కలిపించానని ఇక్కడ నేను సేవ చేయడానికి వచ్చాను కానీ దోచుకోవడాని కాదని,మా కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్ళీ రేషన్ షాపులో తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామని అవ్వీ కూడా సన్న బియ్యం ఇస్తామని

రైతు బంధు 15,000 ఇస్తామని,కౌలు రైతులకు కూడా 12,000 రైతు బంధు ఇస్తామని,అలాగే కరెంటు 200 వందల యూనిట్లు ఉచితం గా ఇస్తామని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా ప్రయాణించే వసతి కలిపిస్తామని,గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తామని ఇలాంటి పథకాలు మీకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చింది అని ఇవి అన్ని గుర్తు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయయవలిందిగా కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ పారిజాత నరసింహ రెడ్డి,ఎనుగు జంగారెడ్డి,సభావాత్ కృష్ణా నాయక్ ,దంతోజు నరసింహ చారీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కి గౌడ్
### కెసిఆర్ నియంతృత్వ పాలన నుంచి ప్రజలను విముక్తి చేసే బాధ్యత న్యాయవాదులే తీసుకోవాలి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి న్యాయవాది మధుయాష్కి గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ నియంతృత్వ పాలననుంచిరాష్ట్ర ప్రజలను విముక్తి చేసే బాధ్యత న్యాయవాదులు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు కాంగ్రెస్ గెలుపుతోనే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతారని అన్నారు కాంగ్రెస్ గెలుపుతోనే రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కలుగుతుందని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు న్యాయవాది ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కిగౌడ్ ఎల్బీనగర్ కాంగ్రెస్ లీగల్ సెల్ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న న్యాయవాదులు చిలకని వెంకట్ యాదవ్ రాపర్తి వెంకటేష్ గౌడ్ బొడ్డు బిక్షపతి గౌడ్ అనంత సేన్ రెడ్డి మహమ్మద్ ముంతాజ్ పాషా రావుల చిన్నారెడ్డి అంశంరెడ్డి జనకాని వెంకట్ యాదవ్ కొండల్ రెడ్డి శశికాంత్ రావుల చెన్నారెడ్డి చిలకాని వెంకట్ రజినీకాంత్ గౌడ్ ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటి సౌభాగ్యమే

## కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అభివృద్ధిని సాధించుకుందాం

## ఊరూ వాడా జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

## కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

## మాడ్గుల్ మండలం శెట్టిపల్లి,గౌరారంలో

## కసిరెడ్డి నారాయణరెడ్డికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

మాడ్గుల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మాడ్గుల్ మండల పరిధిలోని శెట్టిపల్లి,గౌరారంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జై కాంగ్రెస్..కసిరెడ్డి అంటూ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్‌లు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వాదం ఇవ్వాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కల్వకుర్తిని అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ. మూడుసార్లు గెలిచిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గంనికి చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ అరాచక పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. నిరుద్యోగులు, యువతకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరిట ఆయా వర్గాలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్ ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఏ వర్గం ప్రజలకూ న్యాయం జరగలేదని తెలిపారు. కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని, రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. తెలంగాణలో ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పోరాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## బీర్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కప్రాయిపల్లి బిఆర్ఎస్ సర్పంచ్ సామ వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి

పల్లేర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన పలువురు ముఖ్య నాయకులు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)బీర్ల అయిలయ్య సేవలకు మంత్రముగ్ధులై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆత్మకూరు(ఎం) మండలం కప్రాయిపల్లి గ్రామ సర్పంచ్ సామ వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ బండ పద్మ ఐలయ్య , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్నే ప్రభాకర్ రెడ్డి .అలాగే పల్లెర్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి వస్తువుల అంజయ్య , జడ్పీహెచ్ఎస్ విద్యా కమిటీ చైర్మన్ వస్తువుల స్వామి , మేడి కరుణాకర్ , వస్తువుల ఐలయ్య, వస్తువుల ఎల్లయ్య , సీపీఎం పార్టీ నాయకులు సంగపక స్వామి , అంబోజు స్వామి , కానుకుంట్ల సారయ్య , వట్టేపాక మహేష్ ,మేడి కరుణాకర్ , సీనియర్ నాయకులు తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య . ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ పాలన పై ఉన్న వ్యతిరేఖత, గ్రామ పంచాయతీల నిధుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేస్తుంది అని, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధనే లక్ష్యంగా ఏర్పాటు కాబోతున్న కాంగ్రెస్ పార్టీకి వస్తున్న విశేష ఆదరణ పట్ల పార్టీలో చేరుతున్న నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపహడ్ గ్రామంలో కాంగ్రెసు పార్టీలో చేరికలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొత్తపెల్లి కృష్ణ గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో బలవంతంగా నన్ను బిఆర్ఎస్ లో చేర్చడం వల్ల నాకు మానసికంగా ఉండలేక ఇమడలేక శుక్రవారం రోజు పల్లెపహాడ్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో సొంతగూటికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి యూసుఫ్, మాజీ సర్పంచ్ పోరండ్ల లింగయ్య, పాల సంఘం చైర్మన్ పోకల బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగిరి యాదగిరి ఆధ్వర్యంలో జైన్ కావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై నడుము బిగించడం హర్షించదగ్గ విషయం రానున్న కాలం కాంగ్రెస్ జెండా ఎగరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై పల్లె పహాడ్.



## రఘునాథపురం గ్రామంలో జన జాతర మధ్య కొనసాగిన బీర్ల ఐలయ్య ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో జన జాతర మధ్య కొనసాగిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం.



## పొన్నగాని వారి నూతన వస్త్రాలంకరణ మహోత్సవం

ఆత్మకూరు(ఎం) వార్త మిర్రర్ నవంబరు 17 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామ పంచాయతీ మధిర పోసానికుంటకు చెందిన పోన్నగాని సతీష్ గౌడ్-రజిత దంపతుల కూతుర్లకి శుక్రవారం రోజు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జెఎఎస్ ఫంక్షన్ హాల్ నందు చిరంజీవులు పోన్నగాని రితిక మరియు పోన్నగాని కార్తిక లకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎంపీడీఓ ఆఫీసు అసిస్టెంట్, సబార్డినేట్, మరియు ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు.



## ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి,ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , స్థానిక మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ , నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు(ఎం)మండలంలో పటిష్టంగా ఉంది-మండల అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉన్నది. అధికార పార్టీ వారు కార్యకర్తలను ప్రలోభ పెట్టి ఒకరిద్దరిని చేర్చుకొని 30 మంది టిఆర్ఎస్ లో చేరినారు అని, ఆత్మకూరులో టిడిపి ఖాళీ అయిందని అంటున్నారు. వారు శుక్రవారం రోజు తిరిగి సొంత గూటికి టిడిపిలోకి రావడం జరిగినది. కావున టిడిపి ఆత్మకూరు(ఎం)మండలంలో పటిష్టంగా ఉన్నదని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి తదితరులు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.తెలుగుదేశం పార్టీ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకి సంపూర్ణంగా మద్దతు ఇవ్వడం జరిగింది అని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డీ తెలిపారు.



## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కోరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కోరటికల్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరు ప్రజల ఆశాజ్యోతి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి వారిని మంత్రిగా చూడాలని ఆలేరు నియోజకవర్గ ప్రజల కోరిక అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెండెం పురుషోత్తం నేత, కోడిమాల యాదగిరి గౌడ్, వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, బీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్,బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మం పాటి స్వామి గౌడ్, మహేశ్వరం మధుసూదన్, సీనియర్ నాయకులు చిన్నం యాదగిరి, వాకిటి సత్తిరెడ్డి,బస్వ రాములు,కుమ్మరికుంట్ల యాదగిరి,బూషి యాదగిరి, చిన్నం అయిలయ్య,చుంచు వీరస్వామి, అర్చనపల్లి నగేష్,జోగు స్వామి, ఊదరి నర్సింగరావు, సయ్యద్ నజీర్ , యూత్ నాయకులు ఎలిమినేటి పురుషోత్తం, చిన్నం మధు, చిన్నం హరీష్,గజ్జెల్లి వినెయ్,బొంత విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరో బిగ్ షాక్

### "వ్యక్తి పూజలకు ఉన్న విలువ సీనియర్ నాయకులకు లేదు"

### "ఎంపీగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని గెల్పిస్తే అభివృద్ధి చేయలేదు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన సర్పంచ్ ఎంపిటిసి వార్డ్ మెంబర్ లు మూకుమ్మడిగా రాజీనామ తుర్కపల్లి మండలానికి చెందిన మోతీరం తండా సర్పంచ్ బానితుబిచునాయక్, ముల్కల పల్లి ఎంపిటిసి దిరవత్ ప్రతిభ ఆమె భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజేష్ నాయక్, తుర్కపల్లి వార్డ్ సభ్యుడు ఆకుల సతీష్ ,సోషల్ మీడియా ఇంఛార్జి బండరి శ్రీనులు పార్టీకి రాజీనామా చేసి సుమారు 200 మందితోభారతీయ రాష్ట్ర సమితిలో చేరారు. వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఒకరికి ఇంటి పార్టీ అయిందని కాంగ్రెస్ పార్టీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు విలువ లేదని ఎవరైతే భజన చేస్తారో వారికే విలువ ఉందని కాంగ్రెస్ పార్టీ కి కాకుండ బిర్లా ఐలయ్యకూ ఎవరికి జిందాబాద్ కొడితే వారికే విలువ ఉందని వ్యక్తి భజన చేసిన వారికే విలువ ఉందని వారు అన్నారు. తప్పకుండా బిర్లా ఐలయ్యకూ ఓటు రూపంలో ప్రజలే బుద్ధి చెపుతారని అధే విదంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యుడిగా గెలిపిస్తే ఏమీ అభివృద్ధి చేయలేదని అన్నారు. కనీసం గంపెడు మట్టి కూడా తీయలేదు అని అన్నారు. కెసిఆర్ పథకాలు నచ్చి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలోభారతీయ రాష్ట్ర సమితీలో చేరమని అన్నారు. ముచ్చటగా మూడోసారి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని వారు విలేకరుల సమావేశంలో అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బురి రవీందర్ గౌడ్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## లికుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకే ఓటు వేయాలని

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

### "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు వంట గ్యాస్ సిలిండర్ 500/- రూ కే"

### "ప్రతి ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం,లక్ష వెయ్యినూట పదహారు రూపాయలు"

### "కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణలో 23వ వార్డు ఇందిరానగర్ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఆనాడు ఇందిరాగాంధీ పేద దళితులు,ఆదివాసులు, గిరిజనుల కోసం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేయించి ఇండ్లు నిర్మించిన ఘనత ఇందిరా గాంధీకి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఇప్పుడున్న 23వ వార్డు ఇందిరానగర్ కాలనీ కూడా ఆనాడు ఇందిరాగాంధీ ఏర్పాటు చేసినదానికి గుర్తు చేసుకోవడం జరిగింది. ఇప్పుడు ఎన్నికలు రాగానే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లు ఇల్లు తిరుగుతూ మళ్లీ మాయమాటలు చెబుతున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే అది చేస్తాం ఇది చేస్తాం అని గత తొమ్మిది సంవత్సరాలు నుండి కూడా మీ ముఖ్యమంత్రి మీ ఎమ్మెల్యే మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులే కదా పరిపాలన చేసింది.తొమ్మిది ఏళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామని చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎద్దేవా చేయడం జరిగింది. అసలు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేయకుండా బిఆర్ఎస్ పార్టీ కండువా వేసుకొని తిరిగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పంపిణీ చేశారు. తప్ప ఏ ఒక్క నిజమైన అన్ని అర్హతలు కలిగి ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను వెంటనే అమలు చేస్తామని ముఖ్యంగా మహిళలకు 500 రు లకు వంట గ్యాస్ సిలిండర్, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహిణులకు 2500 రు ఆసరా భరోసా మరియు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం,లక్ష వెయ్యినూట పదహారు రూపాయలు ఆర్థిక సహాయం ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు రూపొందించడం జరిగిందని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీని చేతి గుర్తుని ఆదరించి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో గోపే బాబు, కరకాల పోచయ్య, గాయపాక స్వామి, బర్రె యాదగిరి, భూషపాక యాదగిరి, గోపే బాలరాజు, పట్నం వేణు, పోకల నాగరాజు, బర్రె క్రాంతి, నువ్వుల రాజు, కర్మాల రమేష్, మోహన్, స్వామి, బాబి, ఈశ్వరయ్య, నర్సింగరావు, నరేందర్, సాయి, మహేష్, బండారు నాని, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆలేరులో గౌడ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన గౌడ ఆత్మీయ సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతి మాట ఇస్తే తప్పదు. సీఎం కేసీఆర్ కు ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత రెడ్డికి మద్దతుగా గౌడ జాతి పనిచేస్తుంది. సీఎం కేసీఆర్ ఒక్కరు మాత్రమే గౌడ జాతి సంక్షేమం గురించి పట్టించుకుంటున్నారు.గౌడ జాతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక నేత సీఎం కేసీఆర్ . బిఆర్ఎస్ పార్టీకి గౌడ జాతి అండగా నిలుస్తుంది. భవిష్యత్తులో గౌడ జాతి అన్ని విధాలుగా అభివృద్ధి జరిగేందుకు గీత కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు సీఎం కేసీఆర్ కేటీఆర్ లతో మాట్లాడి కృషి చేస్తాను. కారు గుర్తుకు ఓటు వేసి కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం.




# సీసీఆర్ పోరాట ఫలితమే వైద్యుల సస్పెన్షన్
## బిసీసీఆర్ ఫౌండర్ అనీల్ కుమార్

వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి: నవంబర్ 17: అవినీతి అక్రమాలపై నిరంతరం పోరాడే కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సీఆర్ పోరాట ఫలితమే ఓ మహిళ కడుపులో గుడ్డ పేలుక మరిచి కుట్లువేసిన సంఘటనలో డాక్టర్ల తోపాటు నర్సింగ్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడిందని సీసీఆర్ ఫౌండర్ అనీల్ కుమార్ అన్నారు శుక్రవారం స్థానిక ఒక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో అనీల్ మాట్లాడారు జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో గతంలో ఆసుపత్రి వైద్యురాలు నర్సింగ్ స్టాఫ్ నిర్లక్ష్యంతో ఆపరేషన్ చేసిన మహిళ కడుపులో గుడ్డ పేలికను మరిచిపోయి కుట్లు వేసిన సంఘటనపై సీసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేశామన్నారు ఇబ్బందులకు గురైన మహిళకు న్యాయం చేయాలని వైద్యులపై సిబ్బందిపై చర్యలు చేపట్టాలని సీసీఆర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వైద్య ఆరోగ్య కమిషనర్లను ఫిర్యాదు చేశామన్నారు మా ఫిర్యాదులకు స్పందించిన వైద్య విధాన కమిషనర్ ఆసుపత్రి డాక్టర్ శిరీష ఉమా కవిత స్టాఫ్ నర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేశారని అనీల్ పేర్కొన్నారు అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రంజిత్ ను తొలగించాల్సిందిగా సంబంధిత ఏజన్సీకి ఆదేశాలు జారిచేశారన్నారు. అవినీతి అంతం సీసీఆర్ పంతం అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అనీల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సెంట్రల్ కమిటీ మెంబర్ బూక్యా చరణ్ కాంత్ జోనల్ కమిటీ మెంబర్ నెవూరి రత్నాకర్ జగిత్యాల జిల్లా సిసిఆర్ సంస్థ సభ్యులు తాలూకా మల్లేష్ బొల్లి లక్ష్మణ్ చుక్క గంగాధర్ ముస్కు అభిషేకర్ రెడ్డి అంకం భూమయ్య తేలుకంటి గంగాధర్ తుమ్మనపల్లి జయప్రకాశ్ రెడ్డి కిషన్ తదితరులు పాల్గొన్నారు



# డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం అభివృద్ధి
## వరి రైతులను క్వింటాలుకు ఐదు నుండి పది కిలోల కోత విధిస్తూ రైతుల కడుపు కొట్టి%శీ%ది ఈ కేసీఆర్ ప్రభుత్వం
## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగా శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్/సారంగాపూర్ ప్రతినిధి నవంబర్ 17గడప గడపకు ప్రచారంలో భాగంగా నేడు రంగాపేట్, ఒడ్డెర కాలనీ, పోచంపేట్, నగునూరు-లచ్చక్క పేట, పెంబట్ల-కోనాపూర్ గ్రామాల్లో పర్యటించి బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరిన ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగా శ్రావణికొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసి విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్య పరిచి, ఉద్యోగాలు ఇస్తామని నోటిఫికెషన్లు ఇచ్చి డబ్బులకు పేపర్లు అమ్ముకుని నిరుద్యోగులను మోసం చేసి, వరి రైతులను క్వింటాలుకు ఐదు నుండి పది కిలోల కొత విధిస్తూ మిల్లర్ల జేబులు నింపుతూ రైతుల కడుపు కొట్టిన ఈ కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు.ఐదు గ్యారంటీలతో కర్ణాటక ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేపించుకుని పెట్టిన పథకాలకు నిధులు సరిపోకా ఆరు నెలలు గడవకముందే అధికారం కోల్పోవడానికి సిద్ధంగా ఉన్న కూడా, ఆరు గ్యారంటీలు అంటూ మన ముందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు జగిత్యాల ప్రజలు మోసపోవద్దు అని తెలియజేసారు.గ్రామ పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం పంపించిన నిధులను దారి మళ్ళించి రాష్ట్ర ప్రభుత్వం వారి అవసరాలకు ఉపయోగించి ఈరోజు కేంద్రం నుండి నిధులు ఇవ్వడం లేదు అని అబద్దాలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రేంటం జగదీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు డీటీ వెంకటేష్, మండల కార్యదర్శి బొమ్మ కంటి ప్రమోద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బెక్కం గణేష్ రూరల్ మండల అధ్యక్షులు బొల్లి రాము, సారంగాపూర్ మండల్ అధ్యక్షులు తోకల శ్రీధర్, మరియు వివిధ మూర్చాల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణను అభివృద్ధి చేశాం ఆదరించి మళ్లీ గెలిపించండి
## రాయికల్ పట్టణం లో వివిధ కుల సంఘాల పెద్దలు,కార్యవర్గ సభ్యులను కలిసి మద్దతు ఇవ్వాలని కోరిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం, కరంటు ఉచితంగా అందిస్తున్నంకాంగ్రెస్ పాలనలో సర్కారు బడులు ఎట్లుండె...ప్రభుత్వ దవాఖానలు ఎట్లున్నయి..కరంటు సరఫరా ఎట్లుండెనో ప్రజలు ఆలోచించాలి.సర్కారు బడులను బాగు చేసినం...ఇంగ్లీష్ మీడియం విద్యనందిస్తున్నం...సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నం..రాయికల్, జగిత్యాల సర్కారు దవాఖానల రూపురేఖలు మార్చినం....జగిత్యాల పాత బస్టాండ్‌లో ఉన్న ఆసుపత్రిలో అదనంగా వంద పడకలకు పెంచినం...జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల తెచ్చి దానికి అనుబంధంగా 650 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తెచ్చి జగిత్యాల జిల్లా వాసులకే కాకుండా జిల్లా పొరుగు జిల్లాల వారికి సైతం వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినం.తొంబరావుపేట పక్క నుండి కాలువ పోతున్నా చెరువుల్లో నీల్లు ఉండేటివి కావు...సీఎంతో మాట్లాడి కాలువను బాగు చేయిండంతో తొంబరావుపేట చెరువు నిండి అక్కడి నుండి పోరుమల్ల, మైతాపూర్, ఇటిక్యాల, కొత్తపేట, బోర్నపెల్లి వరకు చెరువులు నిండుతునయి.-జీవీలు తాగేందుకు సైతం నీల్లు లేకుండా ఉండె....నేడు నట్టనడి ఎండాకాలం సైతం నీటితో కలకలలాడుతున్నయి.-గొరెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలంలో 23వేల గొరెలను పంపిణీ చేశాము. -కాంగ్రెస్ పాలనలో పింఛన్ ఎంతుండె...ఇప్పుడెంతిస్తున్నమో ఆలోచించండి...రూ. 200 ఉనన పింఛన్‌ను రెండు వేలకు పెంచినం. కాంగ్రెస్ వాల్లు ఇప్పుడిస్తమని ప్రచారం చేస్తున్నరు...మరి గతంలో ఎందుకివ్వలేదు.-ఆడబిడ్డల పెండ్లిల్లకు కాంగ్రెస్ వాల్లు గతంలో పది రూపాయలు కూడా ఇవ్వలేదు..ఇప్పుడు తులం బంగారం ఇస్తమంటే ఎట్ల నమ్మతరుకాంగ్రెస్ వాల్లు అధికారంలో ఉన్నప్పుడు ఇయ్యలేదు, ఆనాడు రైతులు ఎందుకు గుర్తురాలేదు, రెండు సార్లు మంత్రిగా చేసినప్పుడు ఇయ్యాలని అనిపించలేదా...తెలంగాణ వచ్చినంక అన్ని రకాల పింఛన్‌ల మొత్తాన్ని పెంచినము..ఆడిబిడ్డల పెండ్లికి లక్షరూపాయలు అందచేస్తున్నము. కరోనా కాలంలో కూడా సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ ఆపలేదు. కాంగ్రెస్ వాల్లు ఇస్తమంటున్నరు....మేము ఇప్పటికే ఇచ్చినం...ఇస్తున్నం..వచ్చే రోజుల్లో ఆసరా పింఛన్‌ను రూ. 5వేలు, వికలాంగుల పెన్షన్‌ను రూ. 6వేలకు పెంచుతము. ప్రతి మహిళకు రూ. 3వేల పించన్ను ఇస్తాము. ప్రతి వ్యక్తికి రూ. 5లక్షల ఉచిత బీమా అందిస్తం.. హామీలు నెరవేర్చిన, పని చేస్తున్న సర్కారును ఆదరించి ఓటు వేసి గెలిపించాలి.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రామ్

చిట్యాల వార్తా మిర్రర్:లోయోల టెక్నో స్కూల్ చిట్యాల నందు ఏర్పాటు చేసిన ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రామ్ లో స్థానిక ఎస్సై మరియు మున్సిపల్ కమిషనర్ పాల్గొని విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా బాగుంది అని ఈ కార్యక్రమంలో ద్వారా ప్రజల్లో మార్పు రావాలని ఓటు యొక్క ప్రాధాన్యత మరియు హక్కులను గురించి తెలపడం జరిగింది ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పాఠశాల యజమాన్యానికి సిబ్బందిని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుందర్ రాజ్, కిరణ్, శ్రవణ్ ,వెంకన్న ,రాజు ,మధు శ్రీశైలం, జానకి ,లక్ష్మి ,ఉష ,నర్మదా రాణి ,లావణ్య ,సుజాత తదితరులు పాల్గొన్నారు



# సింగరేణి పరిరక్షణ కేసీఆర్ తోనే సాధ్యం
## సింగరేణితో బిఆర్ఎస్ ది పెను వేసుకున్న బంధం
## కార్మికులపై వివేక్ దొంగ ప్రేమ
## బిఆర్ఎస్ చెన్నూరు అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్

మందమర్రి,నవంబర్ 17,వార్త మిర్రర్:-సింగరేణి సంస్థతో బిఆర్ఎస్ పార్టీది పెన వేసుకున్న పేగు బంధమని, తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థ పరిరక్షణ కేవలం తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తీసుకువచ్చిన బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కు మాత్రమే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి,ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. శుక్రవారం సింగరేణి సంస్థ ఏరియాలోని కేకే5 గని పై ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన సింగరేణి కార్మికులందరికి తెలంగాణ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణ తొలి అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులకు ఆదాయపు మినహాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి, కేంద్రానికి పంపినప్పటికి కేంద్రం పెడచెవిన పెట్టిందని గుర్తు చేశారు. సింగరేణిలో బ్రతకాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలన్నారు. సింగరేణి క్వార్టర్ కలిగిన కార్మికుడి జీతం పైన వేసే గ్యాస్, వాటర్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలపై వేసే పెర్క్ టాక్స్ ను కోలిండియాలో అమలు చేస్తున్న విధంగా సింగరేణిలో సైతం యాజమాన్యమే కార్మికులకు తిరిగి చెల్లించేలా చేస్తామని ఇటీవల పట్టణంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. సింగరేణి క్వార్టర్లను కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు ఇస్తామని హామీ ఇచ్చారు. 32శాతం లాభాల వాటాను, తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంట్ ను, సుమారు 17వేల డిపెండెంట్ ఉద్యోగాలను కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చామని తెలిపారు. ఇన్నేళ్లుగా కనబడని వివేక్ కు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం కార్మికులపై దొంగ ప్రేమ చూపిస్తున్నాడనీ, కార్మికులు సంఘాల పేరు మీద తొందరపడి ఆగం కావొద్దని, కోట్ల డబ్బులతో కార్మికులను మోసం చేయాలని వివేక్ కుటుంబం చూస్తుందని ఆరోపించారు. ఏరియాలోని కేకే 6, శ్రావణపల్లి ఓసిపి లను వేలం లో పెడితే ఆనాడు బీజేపీలో ఉన్న వివేక్ ఏనాడు పోరాటం చేయలేదని, ఈ రెండు గనులను వేలానికి వేసి, తన కంపెనీకి అప్పజెప్పాలని కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ కు వేసే ఓటు సింగరేణి సంస్థను ముంచడానికేనని, అసెంబ్లీలో కార్మికుల తరపున గొంతునై నినాదిస్తానని, కార్మికుల ఏజెంట్ గా సేవ చేస్తానని, కార్మికులందరూ సంఘాలకు అతీతంగా తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అనుబంధ సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్)లో చేరిన వివిధ సంఘాలకు చెందిన కార్మికులకు యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 19-11-2023 నాడు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ ముఖ్య అతిథిగా సిఎం కేసిర్ రాక
## ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున రావాలి
## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్
## ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

తల్లకొండ పల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 17 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం 19 నవంబర్ 2023 నాడు సాయంత్రం 4 :00 గంటలకు కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముఖ్యఅతిథిగా రాబోతున్నారని. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు,పేదల పెన్నిధి బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యంగా పనిచేస్తూ నాలుగో సారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా నిలపడిన జైపాల్ యాదవ్ గెలుపు కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రజా ఆశీర్వాద సభ ద్వారా ప్రజల ముందుకు వస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ సభకు లక్షకు పైగా నాయకులు కార్యకర్తలు రైతులు. మహిళలు హాజరు కావాలని కోరారు.నాలుగో సారి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ ని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. చంద్రయ్య. బాల కుమార్ గౌడ్. బుచ్చయ్య. అశోక్. మాజీ సర్పంచ్ రాములు. గంజి శ్రీను. కటికెల శేఖర్ యాదవ్. ఉప సర్పంచ్ సుధాకర్. యాదయ్య యాదవ్. గణేష్ యాదవ్. సుల్తాన్. శ్రీశైలం. సంజీవ. పాల్గొన్నారు



# వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, పిల్లలకు న్యాయ సేవాధికార సంస్థ పూర్తి అండగా ఉంటుంది-కానుగంటి శ్రీశైలం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజపేట మండలంలో శుక్రవారం రోజు వ్యవసాయ న్యాయ సహాయక కేంద్రంకు పది మంది రైతులు రావడం జరిగినది. పారా లిగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ రైతులు ఎలాంటి సమస్యలు అయినా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలన్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, పిల్లలకు న్యాయ సేవాధికార సంస్థ పూర్తి అండగా ఉండి న్యాయం జరిగేలా సహకరిస్తుంది అని అన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామ ప్రజలకు న్యాయ సంస్థలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ అగ్రి లీగల్ ఎయిడెడ్ క్లినిక్ కరపత్రాలను కానుగంటి శ్రీశైలం పంచడం జరిగింది. రైతులు నర్సిరెడ్డి, కొమ్మ సురేఖ, చింతలకుంట్ల రమేష్ రెడ్డి, యాదగిరి, సత్యనారాయణ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ అభ్యర్థికి మద్దతు తెలిపిన యాదవు నేతలు

వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి : నవంబర్ 17: జగిత్యాల అసెంబ్లీ బరిలో బీఎస్పీ అభ్యర్థిగా పోటీలో ఉన్న బల్కం మల్లేష్ యాదవ్ కు రాష్ట్ర, జిల్లా యాదవ సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. శుక్రవారం జగిత్యాల బీఎస్పీ కార్యాలయానికి వచ్చిన యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేకల రాములు యాదవ్ బండి మల్లయ్య యాదవ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయి కుమార్ యాదవ్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కొక్కెర దేవేందర్ యాదవ్ జడల శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలుక కనక రాజు యాదవ్ మద్దతు ప్రకటించి ఈ ఎన్నికల్లో యాదవులందరు సమిష్టిగా బీఎస్పీ అభ్యర్థి బల్కం మల్లేష్ యాదవ్ కు వేయాలని పిలుపునిచ్చారు



# ప్రజాధనాన్ని కొల్లగొట్టిన కేసీఆం ప్రజాసేవకే అంకితం
## మీడియా సమావేశంలో వివేక్ వెంకటస్వామి

మందమర్రి, నవంబర్ 17,వార్త మిర్రర్:-రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టాడని చెన్నూరు నియోజవర్గం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి ఆరోపించారు. శుక్ర వారం మంచిర్యాల పట్టణంలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులందరికీ సంవత్సరంలోపు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సింగరేణిలో ఉద్యోగాలు కోల్పోయారని ఆరోపించారు. చెన్నూరు నియోజకవర్గంలో సింగరేణి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసి 30 నుండి 40 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అనేకమంది ప్రజలు తన దృష్టికి సమస్యలు తీసుకువచ్చారని తెలిపారు. చెన్నూరు లో రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారని విమర్శించారు. మంచిర్యాల నుండి బెల్లంపల్లి వరకు మంచినీటి పైప్ లైన్ కాకా వెంకటస్వామి హయాంలో వచ్చాయని గుర్తు చేశారు. అదేవిధంగా తన అన్నయ్య వినోద్ మంత్రిగా ఉన్న హయాంలోనే జైపూర్ పవర్ ప్లాంట్ మంజూరు చేయడంతో పాటు మందమర్రి పట్టణంలో లెదర్ ఫ్యాక్టరీ సైతం నిధులు మంజూరు చేయించారన్నారు. అదేవిధంగా తాను ఎంపీగా ఉన్న సమయంలోనే ఆర్కేపీ లో రైల్వే బ్రిడ్జి కోసం నిధులు మంజూరు చేయించానని, బ్రిడ్జి నేటికీ పూర్తి కాకపోవడం ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. చెన్నూరులో సహజసిద్ధమైన వనరులు ఉన్నాయని వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి, మైనింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా యువత కోసం మందమర్రి, రామకృష్ణాపూర్, చెన్నూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. చెన్నూరులో అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి వ్యవసాయానికి ఊతం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిలో ఉద్యోగాలు తగ్గించారని, అండర్ గ్రౌండ్ గనులు లేవని, అన్ని ఓపెన్ కాస్ట్ గనులనే ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా తనపై చెన్నూరు బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన ఆరోపణలను కొట్టి పారేశారు. ప్రభుత్వానికి పన్ను కట్టి వ్యాపారం చేసే వ్యక్తినని బాల్క సుమన్ లాగా ఇసుక పన్నులు ఎగ్గొట్టి, సొమ్ము చేసుకోలేదని విమర్శించారు. తన లావాదేవులన్నీ న్యాయబద్ధంగా ఉన్నాయని, తన వ్యాపారాలతో ప్రభుత్వాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన సంస్థలన్నీ ప్రైవేట్ సంస్థలని, వాటి లావాదేవీలతో ప్రజలకు ఎలాంటి నష్టం వాటి లేదన్నారు. గ్రావిటీని పరిగణనలోకి తీసుకోకుండా తుగ్లక్ లాగా కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వంశీ, ఐఎన్టీయూసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు పాల్గొన్నారు.



# ఆర్ఎంపి, పి.ఎం.పి లతోఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
## రాయికల్ బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన200 మంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరగా పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కిష్టంపేట లో గాజంగి విష్ణు బి ఆర్ ఎస్ లో చేరారురాయికల్ పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆర్ఎంపి మరియు పి.ఎం.పి లతో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మోర సుమన్ కుమార్, సుజిత్, శేఖర్,మచ్చ సందీప్,పిప్పోజీ మహేందర్ బాబు, కయితీ సంజీవ్ మరియు మండల ఆర్ఎంపి, పి.ఎం.పి లు పాల్గొన్నారు.



## పట్టణం లో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

మందమర్రి , వార్త మిర్రర్ 17 : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శుక్రవారం మందమర్రి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పట్టణం లోని 24,9,10 వ వార్డు లలో కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి వివేక్ వెంకటస్వామిని అధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటి ఇంటింటికీ ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా రామన్ కాలనీ ఏరియాలోని 20 వార్డు అంగడి బజార్ శివాలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సీనియర్ నాయకులు నోముల ఉపేందర్ గౌడ్,కడారి వీరస్వామి,సోతుకు రాజయ్య,అల్లి వెల్లి శ్రీనివాస్ రెడ్డి,నాయకత్వంలో ఇంటింటికి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహిళకు ప్రతినెల 2500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా,గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం, విద్యా భరోసా, చేయూత పింఛన్లు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బుర్ర రాజు గౌడ్,సోతుకు ఉదయ్,వెల్ది సాయి కృష్ణ,శ్రీరామోజు సాయి,కళ్యాడపు రాకేష్, కళ్యాడపు కళ్యాణ్,బెల్లి నరసింహ,రావుల శ్రీనివాస్,నోముల పోచ గౌడ్,ఆకుదారి శ్రీనివాస్,సొప్పరి రాజ్ కుమార్,సుంకరి ప్రకాష్ రావు,లక్ష్మీ దాస్,సన్నీ, పోచంపల్లి లక్ష్మి,చంద్రకళ, రమాదేవి, కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



## వనస్థలిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన దేవి రెడ్డి రణధీర్ రెడ్డి, చింతల రవి కుమార్ గుప్తా

ఎల్బీనగర్ 17 నవంబర్ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిని అధిక మెజార్టీతో మూడవసారి గెలిపించాలని కోరుతూ ఆయన సోదరుడు దేవి రెడ్డి రణధీర్ రెడ్డి ,వనస్థలిపురం డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తాలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎల్ఐజి పేస్ 2, జై హింద బాబు గల్లి, కాంప్లెక్స్ , హిల్ కాలనీ రైతు బజార్ డబల్ బెడ్ రూమ్, వనస్థలిపురం టెలిఫోన్ కాలనీ తదితర కాలనీలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ గుప్త మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమను అధిక మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని నగరంలోని ఎల్బీనగర్ లో మూడోసారి ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి అధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చాపల శ్రీనివాస్ యాదవ్, కొలిశెట్టి సంజయ్ కుమార్, ఆనంద్ , శ్రీధర్ గౌడ్, మిట్ట రామ్మోహన్, కొలిశెట్టి మమత, సంతోష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## టిక్కెట్టు ఆశించి భంగపడ్డ వర్రి తులసీరామ్ విజయ్ కుమార్ చేవెళ్ల నియోజకవర్గ బీజేపీలో రగులుకున్న ముసలం



శంకర్‌పల్లి: నవంబర్ 17: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గ బీజేపీ పార్టీలో ముసలం మొదలైంది. టిక్కెట్టు ఆశించి వర్రి తులసీరామ్ విజయ్ కుమార్ బంగపడ్డారు. తనను తన అనుచరులకు బీజేపీలో సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరులు, క్యాడర్ తో చర్చించి భవిషత్ కార్యాచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు. బీజేపీ పార్టీని చేవెళ్ల నియోజకవర్గంలో బలోపేతానికి శాయశక్తులా కృషి చేసిన విజయ్చేవెళ్ల అసెంబ్లీ టిక్కెట్టు ఆశించినా, ఆఖరి నిమిషంలో బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నానికి టికెట్ ను కేటాయించడం బాధ కలిగించిందన్నారు.టిక్కెట్టు రాకపోయినా పార్టీ ఆదేశిస్తే ఎక్కడి నుండైనా పనిచేస్తానని గతంలోనే తెలిపిన వర్రీ విజయ్ భవిష్యత్తు కార్యాచరణ కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలతోత్వరలో సమావేశం ఏర్పాటు చేసి తన కార్యాచరణ ప్రకటిస్తారని ఆయన సన్నిహితులు తెలిపారు.



## అల్లిపూర్ విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం ఏర్పాటు

### నూతన అధ్యక్షుడిగా పొలాస సురేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17 రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణులు అంత మ్యాలాపు మురళి ఆధ్వర్యంలో నూతన విశ్వబ్రాహ్మణ సంఘం ఏర్పాటు చేసుకొవడం జరిగినది. దానికి అధ్యక్షుడిగ పొలాస సురేష్, ఉపాధ్యక్షుడిగా ఏలేశ్వరం రాము, కార్యదర్శిగా ఇనుగుర్తి మణికంత, కోశాధికారిగా రేపాక రమేష్, సలహాదారులుగ రేపాక సురేష్, వేగంటి మనిష్ ఇనుగుర్తి లింబాద్రి, మరిసెట్టి నరేష్ ఎన్నుకోబడ్డారు.సంఘ మొదటి సమావేశంలో గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు నిర్ణయించినారు అంతేకాకుండా ఈ యొక్క విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మ్యాలపు మురళి ని సంఘ సభ్యులంతా అభినందించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.



## కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం

అడ్డగూడూరు నవంబర్ 17 ( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూర్ కేంద్రములో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్ ,కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు పూలపల్లి సోమిరెడ్డి ,ఎంపీటీసి పెండల భారతమ్మ పాండు ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారెంటి పథకాలను మహాలక్ష్మి ప్రతి నెల 25000 ,500కే గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం రైతు భరోసా ప్రతి ఏటా కౌలు రైతులకు ఎకరానికి 15000వేలు వ్యవసాయానికి12000 వేలు గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు. ఇల్లు లేనివారికి ఇంటిస్థలం %ఒ% 5 లక్షలు. ఉద్యమకారులకు 250 చ. గ. ఇంటి స్థలం. యువ వికాసం విద్యార్థులకు 5లక్షల విద్యా భరోసా కార్డు. ప్రతి మండలం లో తెలంగాణా ఇంటర్నేషనల్ స్కూల్స్. చేయూత 4000 వేలు నెలవారి పింఛను. 10000 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా. ఈ ఆరు గ్యారంటీలను ప్రజలకి తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో బాల్లెంల సైదులు,నరేష్ , వెంకటేష్ , పవన్,పరుశరాములు మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.



## సొంత గూటికి బిజెపి ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు చెలిమేల లోకేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17సొంత గూటికి బిజెపి నాయకుడు,బీజేపీ ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు చెలిమేల లోకేష్ ఇటీవల బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన వారానికి తిరిగి మళ్ళీ బిజెపి మండల అధ్యక్షులు అన్నవేణి వేణు ఆధ్వర్యంలో బీజేపీ లో చేరడం జరిగింది, ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు మాట్లాడుతూ యువత బి ఆర్ ఎస్ మీద పూర్తి వ్యతిరేకం గా ఉన్నారని స్వచ్ఛందంగా బీజేపీ కి మద్దతు తెలుపుతున్నారని జగిత్యాల లో బీజేపీ జెండా ఎగురవేసి చరిత్ర సృష్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, గోపాల్ జీ, మచ్చ నారాయణ, ఆపవత్ గంగాధర్, తిరుమల్ బానోత్, సీపెల్లి నర్సయ్య, సురధని మల్లారెడ్డి, భారతపు నర్సయ్య, సాయిరాజ్ గౌడ్, బన్న సంజీవ్, అశన్న, తదితరులు పాల్గొన్నారు



## ఇటిక్యాలలో జీవన్ రెడ్డి కోడలు ప్రచారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17రాయికల్ మండలంలో ని ఇటిక్యాల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి టి జీవన్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జీవన్ రెడ్డి చిన్న కోడలు చరిష్మా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు రాయికల్ పట్టణంలోని మూడో వార్డులో రామ్ కి అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



## పేద బడుగు బలహీన వర్గాల ఇండ్ల కోసం, భూముల కోసం ఉద్యమించారు.. జైలుకు వెళ్లారు

**పేద ప్రజల కోసం పోరాడినందుకే భీమ్ భరత్ పై కేసులు:**

**సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి**

**భీమ్ భరత్ శరీరం మొత్తం పోలీస్ దెబ్బలతో నిండి ఉంది.. అయినా! జీవితం మొత్తం ప్రజాసంక్షేమానికే అంకితం**

**కాలే యాదయ్య.. పేద ప్రజల కోసం ఎప్పుడైన ఉద్యమించావా..?**

**ఒక్కనాడు అయినా జైలుకు వెళ్ళావా..? అని ప్రశ్నించారు.**

**కాలే యాదయ్య కబడ్దార్ .. నోటికొచ్చినట్లు వాగితే... ప్రజలే కర్రు కాల్చి వాత పెడ్తారు**

ఒక్కసారి భీమ్ భరత్ ను ఎమ్మెల్యేగా ఆదరించండి.. ఆశీర్వదించండిశంకర్‌పల్లి: నవంబర్ 17: ( వార్త మిర్రర్ న్యూస్ ): చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ శరీరం మొత్తం పోలీస్ దెబ్బలతో నిండి ఉన్నది. అయినా తన జీవితం మొత్తం ప్రజా సంక్షేమానికే అంకితం అయిందని సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఇళ్ల స్థలాల కోసం, భూముల కోసం కొట్లాడితే భీమ్ భరత్ పై అక్రమ కేసులు నమోదు అయ్యాయని, ప్రజల కోసం కొట్లాడి పది సార్లు జైలుకు వెళ్లారని, సిట్టింగ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎప్పుడైనా పేద ప్రజల కోసం ఉద్యమించారా..? పోలీస్ దెబ్బలు తిన్నాడా..? ఒక్కడైనా జైలుకు వెళ్లాడా..? అని ప్రశ్నించారు. తిరుమల తిరుపతి దేవుడినే మోసం చేసిన చరిత్ర కాలే యాదయ్యదని.. ప్రజా హక్కుల కోసం కొట్లాడిన చరిత్ర భీమ్ భరత్ ది అని వారు అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా కాలే యాదయ్య గెలిచినా అడుగడున సమస్యలే ఉన్నాయని ప్రజల బాధలు ఎమ్మెల్యేకు పట్టవా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రజలందరిలో వెలుగులు నింపుతాయని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈసారి ఇటు చేవెళ్లలో, అటు రాష్ట్రంలో భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కాంగ్రెస్ పార్టీ తరపున వారు కోరారు.ఈ సమావేశంలో మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజు గౌడ్, మాజీఎంపిటిసిలు ఎజాస్, మైసయ్య, యాదిరెడ్డి, నాయకులు అనీఫ్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్, మోహన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, ప్రసాద్, కృష్ణారెడ్డి, మల్లికార్జున్, అస్లాం, ఇజాస్, మల్లేష్, జైపాల్, శరత్ రెడ్డి, మహేష్ రెడ్డి, సంతోష్, శమీరుద్దీన్, శ్రీనివాస్, జంగయ్య, నసిరుద్దీన్, ఉన్నారు.



## బిఆర్ఎస్ గెలుపుకు సహకరించాలి

### ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నార్కట్ పల్లి వార్తా మిర్రర్:నార్కట్ పల్లి మండలంలోని జువ్విగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అనంతరం మాట్లాడుతూతెలంగాణ అభివృద్ధిలో ముందుకు పోవాలంటే కేసీఆర్ పాలన రావాలి నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి లోనికి రావాలంటే కూడా కెసిఆర్ పాలన అవసరం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్ నీ చెయ్యాలి అని చిరుమర్తి లింగయ్య అన్నారుపాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి , గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , స్థానిక ఎంపిపి సూది రెడ్డి నరేందర్ రెడ్డి , ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## పార్టీ మీ సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుంది.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి . సికింద్రాబాద్ ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో బండ కార్తీక చంద్రారెడ్డిని బుజ్జగింపు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 17... గత కొన్ని ఏళ్లుగా బీజేపీ కోసం అందిస్తున్న సేవలను పార్టీ జాతీయ నాయకత్వం దృష్టి కి తీసుకెళ్లి సముచితమైన గౌరవం కల్పిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి కి హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ నుంచి బీజేపీ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేసినప్పటికి పార్టీ అవకాశం కల్పించకపోవడంతో తీవ్ర మనస్తాపం తో కొన్ని రోజులుగా పార్టీ కి దూరంగా ఉన్న కార్తీక రెడ్డి నివాసానికి కిషన్ రెడ్డి బుజ్జగింపు కోసం వచ్చారు.. సుమారు 2 గంటపాటు సమావేశం అయిన కిషన్ రెడ్డి ఈ ఎన్నికల్లో కొన్ని సమీకరణాలతో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించలేకపోయినట్లు కార్తిక రెడ్డి కి వివరించారు. రానున్న రోజుల్లో పార్టీ మీ సేవలను మరింతగా వాడుకుంటుదని స్పష్టం చేశారు. కావున సికింద్రాబాద్ నియోజకవర్గ లో పార్టీ బీజేపీ గెలుపుతో పాటు నగరంలోని మిగతా అభ్యర్థుల తో కలిసి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు.దీంతో పాటు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి , సికింద్రాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి రామస్వామి తార్నాక లోని ఆమె ఇంటికి వచ్చి జరిగిన పరిణామాలపై చర్చించి,సముచిత న్యాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు..హామీ ఇవ్వడం తో సికింద్రాబాద్ బీజేపీ పార్టీ గెలుపుకు,జంటనగరాల బీజేపీ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా బండా కార్తీక రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండ చంద్రా రెడ్డి. నియోజకవర్గ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి. వీరన్న, కొన్నె సంపత్, కెఎన్ఆర్. మునిస్వామి, చరణ్, రాజ్ కుమార్, కృష్ణ, రాజేష్, సంతోష్, భూపాల్ రెడ్డి, కాలనీ సంఘాల నేతలు పాల్గొన్నారు.



## మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితమ్మకు షాక్ బీఆర్ఎస్ ను వీడి కెఎల్అర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్ గజ్జల రామచందర్

వార్త మిర్రర్ నవంబర్ 17 : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల రామచందర్ బిఆర్ఎస్ పార్టీని వీడి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గజ్జల రామచందర్ మాట్లాడుతూ ఒక దళిత కార్పొరేటర్ నైన నాకు బీఆర్ఎస్ పార్టీలో ఆత్మగౌరవం కొరవడిందని, నాపై రాజకీయ అణిచివేత జరుగుతుందని గౌరవానికి ప్రతికైన కాంగ్రెస్ పార్టీలో చేరాలని, ఆసక్తిగా వచ్చి పార్టీలో చేరాను. మహేశ్వరం నియోజకవర్గంలో కంచుకోట అయిన కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గెలుపులో నా వంతు కృషి ఉండాలని, ఆరు గ్యారెంటీ పథకాలు అనగారిన వర్గాలకు చేరుతాయని, కాంగ్రెస్ పార్టీలోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.



## కె ఎల్ అర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్

వార్త మిర్రర్ నవంబర్ 17 : తెలుగుదేశం పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, మీర్పెట్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఈరోజు కిచన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.



# సికింద్రాబాద్ లో బిజెపి జెండా ఎగరవేస్తాం.... అభ్యర్థి మేకల సారంగపాణి

## బీసిని సీఎం చేస్తామన్న బిజేపిని అందరించండి..మేకల

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 17... సికింద్రాబాద్లో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన నాయకులు కార్యకర్తలతో కలిసి తార్నాక డివిజన్లోని ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావు ఇక్కడి సమస్యలను గాలికి వదిలేసారని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ లోని శాంతినగర్, అర్యనగర్, ఆదర్శ కాలనీ, లక్ష్మీనగర్ యాదవ బస్తీ, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలసి కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలనీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రధాని నరేంద్ర మోడీ పాలన తెలంగాణలో రావాలంటే ప్రజలందరూ బిజేపిని ఆదరించాలనీ అన్నారు. మొట్టమొదటి సారిగా బీసిని సిఎం చేస్తానని ప్రకటించిన బిజేపిని బహుజన వర్గాలందరూ బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క పర్యాయం బిసిలందరూ తమ ఐఖ్యతను ప్రదర్శించాల్సిన సమయం అసన్నమైందన్నారు. బీసిని అయిన తనను గెలిపిస్తే మీ అందరికి సేవ చేస్తానని పేర్కొన్నారు. పలు బస్తీలో, కాలనీల్లో బిజేపి అభ్యర్థి సారంగపాణిపై పూల వర్షం కురిపిస్తూ, హారతలిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శారద మల్లేష్, నాగేశ్వర్ రెడ్డి, సుక్క గణేష్ ముదిరాజ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, శ్రీనివాస్ చారి, రాము వర్మ, అనిత,అనూష,జమ్మికుంట వేణు తదితరులున్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ అభయ హస్తం హర్షణీయం

## రాపర్తి వెంకటేష్ గౌడ్

## కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్ హైకోర్టు న్యాయవాది



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదుల సంక్షేమానికి అభయ హస్తం హర్షణీయమని అన్నారు రాపర్తి వెంకటేష్ గౌడ్ న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామన్నారు ఐదు సంవత్సరాల లోపు ప్రాక్టీసింగ్ జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల 5వేల గౌరవ భృతి ప్రకటించారు యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్స్టిట్యూట్ ద్వారా శిక్షణ ఇచ్చి బార్ కౌన్సిల్కు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 100 కోట్లు కేటాయించడం అర్షనీయమన్నారు న్యాయవాదులకు భీమ కింద ఐదు లక్షల రూపాయలు మరియు న్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేస్తున్నారు ఎస్సీ" ఎస్టీ" మరియు బిసి" న్యాయవాదులకు జీ.పి (గవర్నమెంట్ ప్లీడరు) పి.పి(పబ్లిక్ ప్రోరెక్యూటర్,) మరియు ఏ.జీ.పీ లుగా సమాన అవకాశాలు కల్పిస్తాం అన్నారు 41 సి.ఆర్.పి. సి లో సవరణలు తీసుకువచ్చి విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు అర్హులైన ప్రతి ప్రాక్టీసింగ్ న్యాయవాదికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు న్యాయవాదుల సంక్షేమానికి అభయ హస్తం మేనిఫెస్టో రిలీజ్ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్



# బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ మరియు సీపీఎం పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

## 'స్థానిక జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా సమక్షంలో చేరికలు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 17 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంపల్లెర్ల గ్రామం నుండి స్థానిక జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో పల్లెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ వస్తుప్పుల అంజయ్య, ఎస్ఎంసి చైర్మన్ వస్తుపూల స్వామి, బిఆర్ఎస్ నాయకులు వస్తుప్పుల ఐలయ్య,మేడి కరుణాకర్, వస్తుప్పుల ఎల్లయ్య,సీపీఎం నాయకులు సంగపాక స్వామి, అంబోజు స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్ రాజకీయ విశ్లేషకులు కానుకుంట్ల సారయ్య, బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి నరేందర్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మడం లేదు హామీలే తప్ప అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వైపల్యం చెందింది ఆలేరు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని అని ధీమా వ్యక్తం చేశారు. ఇది ఆరంభం మాత్రమే రేపటి నుంచి రెగ్యులర్ చేరికలు ఆత్మకూరు మండలం వివిధ గ్రామాల నుంచి వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకొల హనుమంతు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు కన్నవేని రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తుప్పుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 17యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామం నుండి వివిధ పార్టీల నుండి 15 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని చేయడం జరిగింది,చేరిన వారు బుడిగే మహేష్,నారి అభిషేక్ పురుషోత్తం, నల్లగంటి లింగస్వామి,కానుగు నరేష్, రాజు మధు నారి నితిన్ విజయ్ శివాజీ,కే మధు,కే వెంకటేష్,ఎన్ పవన్,ఎన్ శేఖర్,ఎండి షాకీర్ ఈ కార్యక్రమంలో,నారి మల్లేష్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు,కొమురవెల్లి ప్రదీప్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు,మండల యువజన విభాగం అధ్యక్షులు పాల్సం రాజు,కనికరపు రము, కందరపు సురేష్ కాశమల్ల శేఖర్,మన్యం ప్రకాష్ రెడ్డి,మామిళ్ళ కిరణ్,నారి బాలకృష్ణ,నారిసాయికుమార్ మండల బీఆర్ఎస్ యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బెజ్జంకి మండలానికి చేరిన ఉస్మానియా నిరుద్యోగుల యాత్ర

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ గత తొమ్మిదేళ్లుగా ఉద్యోగాలు ఇవ్వక అరిగోస పెడుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గములో నిరుద్యోగ చైతన్య యాత్రలు చేపట్టి నిరుద్యోగులను సంఘటితం చేసి.. అమ్మలాంటి పార్టీ నిరుద్యోగుల పాలిటి పెన్నిధి అయిన కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మా బతుకులు బాగుపడతాయి.అంటూ శుక్రవారం రోజున బెజ్జంకి మండల కేంద్రానికి చేరిన యాత్ర. యాత్ర ఇంచార్జి గండికోట సురేష్, మాట్లాడుతూ ముసలోళ్ళు మీ కన్న బిడ్డలు, మీరు కన్నబిడ్డల బిడ్డలు భవిష్యత్తు కావాలంటే పింఛను పేరుతొ దగాచేసే కల్వకుంట కుటుంబాలన్నీ గద్దెదించాలి.మీ పింఛన్ ఎక్కడికి పోదు బారాబరీ వస్తుంది..ఉద్యోగాలు ఇవ్వక, వచ్చిన నోటిఫికేషన్లలో అడ్డగోలు రుసుములు, ఆపలేని లీకులు, గంప గుట్టగా వేలం వేసి అమ్ముకుంటున్నారు. మీ బిడ్డలు బాగు పడాలంటే చేతి గుర్తుకే ఓటు వెయ్యండని కోరారు.ఈ కార్యక్రమంలో ఓయూ నిరుద్యోగ యాత్ర ఇంచార్జి గండికోట సురేష్, టీం మేనేజర్ వెంకటేష్, స్పోక్ పర్సన్ ఈశ్వర్ , సోషల్ మీడియా టీం ప్రసాద్ , స్వామిలు యాత్రలో ఉండగా బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,పోతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్, శానగొండ శ్రావణ్, లింగాల శ్రీనివాస్, చెట్టి రాజు,అక్కరవేణి పోచయ్య, మానాల రవి, దోనె వెంకటేశ్వర్ రావు,జేరిపోతు మధు, తిరుపతి రెడ్డి,చెన్నా రెడ్డి, మహేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు చేనవెల్లి గ్రామంలో శుక్రవారం సందర్భంగా 6 గ్యారంటీల ప్రచారం, లో భాగంగా మైనారిటీ సెల్ అధ్యక్షులు నసిర్ బిగ్. తఖి బాబా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,, రమేష్ రెడ్డి తిరుపతి రెడ్డి, తస్లీమ్, నయీముద్దీన్, కాజా, గ్రామ మైనార్టీ యువకులు పాల్గొన్నారు



# తనకు మైనారిటీల సంపూర్ణ మద్దతు

# సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 17 ...సికింద్రాబాద్ నియోజకవర్గం చిలుకలగూడ లో ఎన్నికల ప్రచారం లో భాగంగా పలు మసీదుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మైనారిటీలను కలిసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడి మసీదు, ఏక్మినార్ షాబాద్ చౌక్, జమీర్ మసీద్,యూనివర్సిటీ మసీదు వద్ద ఆదం సంతోష్ కుమార్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ కి సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు మైనారిటీలు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మైనారిటీలకు న్యాయం జరుగుతుందని, సికింద్రాబాద్ లో కాంగ్రెస్ ను గెలిపించుకుని తీరుతామని మైనారిటీలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ మానిఫెస్టోలో మైనారిటీలకు పెద్ద పీఠ వేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో సంక్షేమ పథకాల్లో మైనారిటీల తో సహా అన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువతకు , మహిళలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు ఏటా రూ. వెయ్యి కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అబ్దుల్ కలాం తౌఫా – ఏ – తలీం పథకం ద్వారా పి.హెచ్. డి, ఎంఫిల్ పూర్తి చేసిన ముస్లిం, క్రిస్టియన్ , సిక్కు, ఇతర మైనారిటీ యువతకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డిఎస్సి ని పెట్టనున్నట్లు వెల్లడించారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.



# బిజెపి పాలనలోనే ప్రజా సంక్షేమం

# -ఇబ్రహీంపట్నంలో బిజెపి గెలుపు

# ఎన్నికల ప్రచారంలో నోముల

# దయానంద గౌడ్ వార్త మిర్రర్, రహీంపట్నం ప్రతినిధి

నవంబర్ 16 ,శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపటం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోములు దయానందు గౌడ్ ఇబ్రహీంపట్నం మండలంలోని, రాయపోల్ , మందగూడ , దొండ గూడ, ముకునూరు, దండు మైలారం, నెర్రపల్లి , జాజోన్ బాయి, మాన్యగూడ, పోల్కంపల్లి , ఎన్ గల్ గూడ, నాగన్ పల్లి, గ్రామాల్లో శుక్రవారం బిజెపి పార్టీ శ్రేణులతో ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన రౌడిరాజ్యమని, కర్ఫ్యూల రాజ్యమని, కాంగ్రెస్ కి ఓటువేస్తే భయాందోళనలతో బతకాల్సివస్తుందని అన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థిని స్థానిక గ్రామాల ప్రజలే తిరగబడి తరిమికొడుతున్నారని అన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చిందని బీఆరెస్ అక్రమాలను అర్థం చేసుకున్నారని, ప్రజలే బీఆర్ ఏస్ పార్టీకి చరమ గీతం పాడుతారని అన్నారు.భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నోముల దయానంద్ గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా తెరాస ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజలకు ఒక తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కనీసం అర్హులైన వారికి పెన్షన్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. అన్ని అపార్టీలకు అవకాశం ఇచ్చామని ఈసారి బిజెపికి అవకాశం ఇద్దామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

## బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ

## దేవరకొండబిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

## రవీంద్ర కుమార్,రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి

దేవరకొండ నవంబర్ 17 వార్త మిర్రర్ :మరోసారి దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి లు అన్నారు.గురువారం దేవరకొండ మండలం ఇద్దంపల్లి,ఎల్లారెడ్డిబావి,పాత్లవత్ తండా(టి), పాత్లవత్ తండా(పి), పదమ టిపల్లి, జిల్లపల్లి, తూర్పుపల్లి, సభవత్ తండా,కొమ్మేపల్లి, కొండబిమానపల్లి,పెద్ద తండా,శేరిపల్లి,రత్య తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.......దేవరకొండ ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్లైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, రైతుబంధు, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు.అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ అని ఆయన అన్నారు.వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు.తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు.వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు,రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు,మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇవ్వడం జరుగుతుంది.సౌభాగ్య లక్ష్మీ పథకఅర్హులైన ప్రతి మహిళకు రూ.3,016లు భృతి,ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అర్హులైన వారికి రూ.400లకే గ్యాసి ిలిండర్,అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆరోగ్య లక్ష్మీ పెంపు ఆరోగ్య లక్ష్మీ రూ.15లక్షలకు పెంచడం జరుగుతుంది అని ఆయన అన్నారు.బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం,దళిత బంధు కొనసాగింపు జరుగుతుంది అని ఆయన అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గ్యారంటీలు పూటకొకటి ఎగిరిపోతున్నాయి అని తెలిపారు.ఆరునెలలకే కర్ణాటక అతలాకుతలం అవుతున్నది అని ఆయన అన్నారు.అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం అని అన్నారు.తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ, గోదావరి జలాలను తెలంగాణ బీళ్లకు మళ్లించుకున్నాం అని తెలిపారు.కొత్త జిల్లాలు ఏర్పాటు .. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం అని అన్నారు.విద్య, వైద్యం, తాగునీళ్లు, సాగునీళ్లు, విద్యుత్ రంగాలను గణనీయంగా అభివృద్ధి చెందిందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదు అని అన్నారు.ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు అని తెలిపారు.తెలంగాణ గురించి అడిగితే ఇడ్లీనా, దోశనా అని అధికార మదంతో అవమానకరంగా మాట్లాడి తెలంగాణ ప్రజలకు చేసిన గుండె కోత మిగిల్చారు అని తెలిపారు.కాంగ్రెస్ చేసిన గాయాలను ప్రజలు అప్పుడే మరిచిపోరు అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో అనుభవించిన బాధలు, కష్టాలు ప్రజలకు తెలుసు అని తెలిపారు.అప్పుడే వాటిని మరిచిపోయి ప్రజలు కాంగ్రెస్ ను ఆదరిస్తారనుకోవడం అత్యాశ అని అన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,హన్మంత్ వెంకటేష్ గౌడ్,నేనావత్ కిషన్ నాయక్,జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్ ,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, కొండా బీమనపల్లి సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి రమావత్ రమేష్ నాయక్,,తదితరులు ఉన్నారు.




# డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ను సన్మానించిన వంజరి వెంకటేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 17.. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ను వార్డ్ మెంబర్ వంజరి వెంకటేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎన్నికల సందర్భంగా లాలపేట్ ప్రధాన రోడ్ లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా హాజరైన పద్మ రావు గౌడ్ ను వంజరి వెంకటేష్ ఘనంగా సత్కరించారు. పార్టీ గెలుపు కోసం తమ అందరం సైనికుల పనిచేస్తామని పద్మా రావు గౌడ్ కు ఆయన పేర్కొన్నారు.

# ఈనెల 20 ,న నల్గొండలో జిల్లా పాఠశాలల హాకీ, హ్యాండ్ బాల్, పవర్ లిఫ్టింగ్ క్రీడా జట్ల ఎంపిక

మిర్యాలగూడ ,నవంబర్:- 17 (వార్త మిర్రర్ )ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 14,17 సంవత్సరాల బాల,బాలికల జిల్లా జట్ల ఎంపిక ఈనెల 20 తేదీన నల్గొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియం లో హాకీ, హ్యాండ్ బాల్,(పవర్ లిఫ్టింగ్,అండర్-17 సంవత్సరాల బాల బాలికల ఈ క్రీడలలో జిల్లా జట్లను ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి, వాసుదేవ రావు తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు బోనాఫైడ్ సర్టిఫికెట్ తో ఇంటర్ చదువుతున్న క్రీడాకారులు బోనాఫైడ్ తో పాటు 10 వ తరగతి మార్కుల మెమో తో ఉదయం 9 గంటలకు అవుట్ డోర్ స్టేడియం లో హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఎం నాగరాజు 9441463290 నెంబర్కు ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవచ్చని కోరారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
## ఓటర్లు అందరూ కాంగ్రెస్ వైపే-మార్పు తథ్యం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్17:రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి వందలాది మందితో భారీ ర్యాలీతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ ఓటర్లందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని మార్పు తద్యమన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని,ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయనుందని అన్నారు.కెసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రం అప్పుల పాల అయిందని, ప్రతి ఒక్కరి తలపై లక్ష 50 వేల అప్పుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మీ పథకం కింద లక్ష అరవై వేల రూపాయలు,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయల రైతుబంధు,55 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి 4000 రూపాయల చొప్పున పెన్షన్ ఇస్తుందన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుమల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని,మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.ఓసారి అవకాశం



ఇవ్వాలని రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని ఓటర్లందరూ చేతి గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి,సీతారాంరెడ్డి,ప్రేమ్ కుమార్,చాకో, పవన్,లల్లు తదితరులు పాల్గొన్నారు.



## మసీదు గూడెంలో
## ఇంటింటి ప్రచారం నిర్వహించిన చలమల్ల కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 17 : చౌటుప్పల్ మండలం మసీదు గూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి తనకు ఓటు వేసి అవకాశం కల్పించాలని కోరారు. మునుగోడు అభివృద్ధి నా లక్ష్యం, ఈ ప్రాంతంలో అనేకమైన సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం నాను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీధర్, గూడూరు మల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి,వాకిటి పద్మా రెడ్డి, తాడేపల్లి కిష్టయ్య, దేవరకొండ రమేష్,వాకిలి రమణారెడ్డి, పిశాటి రామ్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రామిడి రవీందర్ రెడ్డి, తేలుకుంట శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు..

# దేవరకొండను జిల్లా చేయడం బిజెపితోనే సాధ్యం

## బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్



కొండమల్లేపల్లి నవంబర్ 17 వార్త మిర్రర్ : దేవరకొండ జిల్లా భాజాపా తోనే సాధ్యమని దేవరకొండ భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోలు ముంతల్ పహాడ్, రాముని గుండ్ల తండ,ఏపూరి తండ, చెన్నారం,గన్యనాయక్ తండ,కేశ్య తండ కొండమల్లేపల్లి పలు గ్రామాలలోఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ను పరిపాలించిన టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు చేసిన అభివృద్ధి శూన్యమని ఒకరిని నొకరు దూషించుకోవడం తప్ప చేసిందేమీ లేదని, కేంద్రంలో బిజెపి పాలన సుస్థిరంగా ఉండటమే కాకుండా దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని భారతదేశం మొత్తం నరేంద్ర మోడీ పాలన కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ప్రయాణిస్తుందని ఆయన అన్నారు.భాజాప రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని,దేవరకొండకు రైలు మార్గం తెస్తానని, దేవరకొండ లో పీజీ కాలేజీ తెస్తానని నా సొంత డబ్బులతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో కల అన్ని ఆలయాలను నిర్మిస్తానని, గెలిచిన ఆరు నెలల్లో అభివృద్ధి ఏంటో చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, ఏటి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బోడిగె సాంబశివ గౌడ్, ఎంపీటీసీ చెనగోని శివగౌడ్, కంచర్ల కిరణ్ కుమార్ రెడ్డి, భూతరాజు భరత్ నెల్లికంటి గోపి బోడ అంజి తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం మైనార్టీలకు
## అండగా ఉంటా , సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్:-17 ( వార్త మిర్రర్) : నిరంతరం ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని కరీం మజీద్ పెద్ద మసీద్, చిన్న మసీద్, షాబునగర్ మసీదుల వద్ద ముస్లింలను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ముస్లింల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశానన్నారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పట్టణంలో షాది ఖానా ఏర్పాటు చేశారని నిర్మించానని చెప్పారు. కబరస్తాన్ కోసం మండలంలోని అవంతిపురం వద్ద 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పిచ్చినట్టు తెలిపారు. మిర్యాలగూడలో మత ఘర్షణలు లేకుండా లౌకికవాదాన్ని కాపాడేనన్నారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. మా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం అండగా నిలిచిన మీకు మా మద్దతు పూర్తిగా ఉంటుందని ముస్లింలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్, నాయకులు రావి నాయక్, డా. మల్లు గౌతమ్ రెడ్డి, ఎండి అంజాద్, వదూద్, ఆఫన్ అలీ, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం ఆలేరుగడ్డపై
# గులాబీ జెండా ఎగురవేద్దాం-ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్

ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ నవంబర్ 17 : ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు పల్లెర్ల గ్రామంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఇంటి ఇంటికి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది పల్లెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేసింది అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మరొక్కసారి అవకాశం ఇద్దాం మళ్ళీ తెలంగాణ ప్రభుత్వం రావాలి. ఆలేరు ఎమ్మెల్యే గా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కావాలి. ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉండాలి. కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్.కె రహీం, గోపనబోయిన ఐలయ్య, మేడి బాలకృష్ణయ్య, మల్లయ్య, వెంకటయ్య ,రాజు, వెంకట్ రెడ్డి, యాదయ్య ,అర్జున్, నరేష్ ,ఎస్ కే యాకూబ్ ,వేణు ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## కిష్టంపేటలో ఉప్పొంగిన ఉత్సాహంతో
## గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించిన బిజెపి శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17 : రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు జగిత్యాల బిజెపి అభ్యర్థి శ్రీమతి భోగ శ్రావణి విజయం సాధించాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు సురేష్, ఆవుల రాజశేఖర్, నల్లాల మల్లేష్,వేములవాడ మహేష్, గాజంగి విష్ణువర్ధన్, చల్ల శ్రీకర్, బోగ కృష్ణ హరి, తంగెళ్ల గంగాధర్, మారుపాక రమేష్, ఆడేపు నరేందర్, సామాంతుల రాజారెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇంటింట ప్రచార నిర్వహించిన
## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 17 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం లో ఇంటింట ప్రచారం పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మి తనంతరం మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి ని అధిక అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునుగోడు అభివృద్ధి జరగాలంటే రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకటరెడ్డి , ఉదరి యాదయ్య, సుర్కంటి చిన్న వెంకటరెడ్డి, తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## ఇటిక్యాల లో బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్
## చిలుకమర్రి మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 17 : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి శ్రీమతి భోగ శ్రావణి కి మద్దతుగా నిర్వహించిన ప్రచారం, మరియు కార్యాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అన్నవేని వేణు, ఇటిక్యాల సింగిల్ విండో చైర్మన్ మహిపతి రెడ్డి, ఇటిక్యాల గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు రాజేందర్ రెడ్డి, సాయి, అర్జున్, విజయ్ రెడ్డి, రవి, మండల యువమోర్చా అధ్యక్షులు మధు, దళిత మోర్చా అధ్యక్షులు రమేష్, మండల ఉపాధ్యక్షులు కోల శంకర్, నాగరాజు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం
## ఆలేరుగడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం
### ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్

ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ నవంబర్ 17 : ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు పల్లెర్ల గ్రామంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఇంటి ఇంటికి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది పల్లెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేసింది అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మరొక్కసారి అవకాశం ఇద్దాం మళ్ళీ తెలంగాణ ప్రభుత్వం రావాలి. ఆలేరు ఎమ్మెల్యే గా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కావాలి. ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉండాలి. కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్.కె రహీం, గోపనబోయిన ఐలయ్య, మేడి బాలకృష్ణయ్య, మల్లయ్య, వెంకటయ్య ,రాజు, వెంకట్ రెడ్డి, యాదయ్య ,అర్జున్, నరేష్ ,ఎస్ కే యాకూబ్ ,వేణు ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలో
# విస్తృతంగా ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ

దేవరకొండ నవంబర్ 17 వార్త మిర్రర్ : దేవరకొండ మున్సిపాలిటీలో ఇంటింటా ముమ్మరంగ ప్రచారం నిర్వహించిన నేనావత్ జ్యోతి ప్రసన్న అభిలాష్ నాయక్ 8 వ వార్డు లో కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి-శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినారని దేవరకొండ పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సతీమణి జ్యోతితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2009లో బాలు నాయక్ ఎమ్మెల్యేగా గెలిచి పట్టణంలో ఆర్డీవో కార్యాలయాన్ని 30 పడకలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా ఆసుపత్రిగా ఏర్పాటు చేయడంతో పాటు ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం గురుకులాలు మోడల్ స్కూలు ఆయన హయాంలోనే తీసుకువచ్చారని అన్నారు. పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి నేనావత్ బాలు నాయక్ కృషి చేశారని అన్నారు. బాలు నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యునుస్. ఎల్ డి ఎం కో ఆర్డినేటర్ ధార భాస్కర్. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.సీనియర్ న్యాయవాది నెమ్మికంటి గౌరీ శంకర్.మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర



గౌతమి,ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు కుమార్ నాయక్ యువజన కాంగ్రెస్ నేతలు ఇంతియాజ్. బాబురామ్.హరి . మకట్ లాల్.లక్ష్మీ.దేవి తదితరులు ఉన్నారు